News Daily
ఎడిటర్ :
B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in :
www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website
cknewstv.in

సంపుటి : 01 | సంచిక :316 | ఖమ్మం | మంగళవారం,డిసెంబర్ 26, 2023 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# పొగమంచు మృత్యువై కమ్మేసి..

- ఆటో, లారీ ఢీ.. నలుగురి దుర్మరణం.. అంతకుముందే ప్రమాదంలో బంధువు మృతి
- అక్కడికి వెళుతూ మృత్యువాత.. నల్లగొండ జిల్లా నిడమనూరులో విషాదం
- వికారాబాద్ జిల్లాలో చెరువులోకి కారు.. ఒకరి మృతి.. నలుగురు క్షేమం
- కాపాడాలంటూ బాధితుల వేడుకోలు.. వీడియో తీస్తూ కాలక్షేపం చేసిన జనం
- శంషాబాద్‌ను కమ్మేసిన పొగమంచు!.. పలు విమాన సర్వీసుల దారి మళ్లింపు
- గన్నవరం, బెంగళూరుకు తరలింపు.. ప్రయాణికులకు తీవ్ర ఇక్కట్లు

పొగమంచు నిండు ప్రాణాలను బలిగొంది. బంధువుల్లో ఒకరు రోడ్డు ప్రమాదంలో చనిపోయారని రాత్రిపూట ఫోనొస్తే తెల్లవారుజామునే లేచి ఏడుగురు ఓ ఆటో మాట్లాడుకొని ప్రయాణం కట్టారు! బయలుదేరిన కొద్దిసేపటికే వారు ప్రయాణిస్తున్న ఆటో ఘోరరోడ్డు ప్రమాదానికి గురైంది. దట్టమైన పొగమంచు కమ్ముకోవడంతో ఆటోను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో నలుగురు మృత్యువాతపడ్డారు. నల్లగొండ జిల్లా నిడమనూరు మండలం వేంపాడ్ శివారులో కోదాడ-జడ్చర్ల జాతీయ రహదారిపై సోమవారం తెల్లవారుజామున ఈ రోడ్డు ప్రమాదం జరిగింది. నిడమనూరు ఎస్ఐ గోపాల్‌రావు వివరాల ప్రకారం.. నల్లగొండ జిల్లా పెద్దవూర మండలం నీమానాయక్‌తండా శివారు మల్లెవానికుంటతండాకు చెందిన రమావత్ కేశవులు అలియాస్ శివ (19) ఆదివారం రాత్రి గుంటూరు నుంచి తండాకు వెళ్లేందుకు బైక్‌పై బయలుదేరాడు. రాత్రి 10:30కు నిడమనూరు మండలం వేంపాడ్ స్టేజీ వద్ద రోడ్డు దాటుతున్న వేంపాడ్ గ్రామానికి చెందిన బలుగూరి సైదులు(60)ను శివ ఢీకొట్టాడు. ఈ ప్రమాదంలో శివ, సైదులు మృతిచెందారు. శివ మృతిచెందిన విషయం తెలుసుకున్న కుటుంబ సభ్యులు, బంధువులు అతడిని చూసేందుకు తెల్లవారుజామున 4గంటలకు ఆటోలో పెద్దవూర మండలం నీమానాయక్‌తండా

వివరాలు 2లో..



# మరో మూడు నాలుగు రోజులు చలి తీవ్రత ఉండే అవకాశం

- మూడ్రోజుల పాటు 11 నుంచి 15 డిగ్రీలు నమోదయ్యే ఛాన్స్
- ఈ క్రమంలో మూడ్రోజుల పాటు ఎల్లో అలర్ట్ జారీ చేసిన వాతావరణ శాఖ
- ఆయా జిల్లాల్లో భారీగా పడిపోయిన ఉష్ణోగ్రతలు

వివరాలు 2లో..



# కాళేశ్వరం లోపాలపై నజర్

29న మేడిగడ్డకు మంత్రులు ఉత్తమ్, దుద్దిళ్ల

పీపీటీ ప్రజెంటేషన్ ఇవ్వనున్న బృందం

గత ప్రభుత్వ తప్పిదాలను వివరించే చాన్స్



**సీకే న్యూస్ హైదరాబాద్ :** కాళేశ్వరం ప్రాజెక్టు లోపాలను బట్టబయలు చేయాలని కాంగ్రెస్ ప్రభుత్వం నిర్ణయించింది. ఇందులో భాగంగానే ఈ నెల 29న నీటిపారుదల శాఖ మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు మేడిగడ్డను సందర్శించనున్నారు. మేడిగడ్డ బ్యారేజీ కుంగుబాటుతోపాటు కాళేశ్వరం ప్రాజెక్టులోని లోపాలపై పవర్‌పాయింట్ ప్రజంటేషన్ ఇవ్వనున్నారు.

వివరాలు 2లో..

# ఓటమితో కుంగిపోవద్దు

## లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం కండి

బీఆర్ఎస్ నేతలకు కేటీఆర్ పిలుపు

అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిన అభ్యర్థులే.. ఆ నియోజకవర్గాలకు ఇన్‌చార్జులు

కర్ణాటక మంత్రి వ్యాఖ్యలు హాస్యాస్పదం

రైతులు కరువును కోరుకోరు: కేటీఆర్



**సీకే న్యూస్ హైదరాబాద్ :** అసెంబ్లీ ఎన్నికల్లో ఎదురైన ఓటమితో కుంగి పోవద్దని, లోక్‌సభ ఎన్నికలకు సిద్ధం కావాలని బీఆర్ఎస్ శ్రేణులకు ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపునిచ్చారు. ఈ మేరకు అసెంబ్లీ నియోజకవర్గాల వారీగా సమావే శాలు ఏర్పాటు చేసుకోవాలన్నారు. జనవరి 26లోగా సమావేశాలు పూర్తి చేయాలని సూచించారు. సోమవారం తెలంగాణ భవన్‌లో చేవెళ్ల లోక్‌సభ నియోజకవర్గ నేతలతో కేటీఆర్ సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. లోక్‌సభ ఎన్నికల బరిలో నిలిచే బీఆర్ఎస్ అభ్యర్థులను గెలిపించేందుకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని, గెలిచిన ఎమ్మెల్యేలతోపాటు ఓటమి చెందినవారు సైతం నియోజకవర్గాల్లో ప్రజలకు, పార్టీ శ్రేణులకు అందుబాటులో ఉండాలని అన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో పరాజయం చెందిన అభ్యర్థులే ఆయా నియోజకవర్గాల ఇన్‌చార్జులని స్పష్టం చేశారు. వారు ఆయా నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలన్నారు. కాగా, రైతులు ఏటా కరువు రావాలని కోరుకుంటున్నారంటూ కర్ణాటక మంత్రి శివానంద్ పాటిల్ చేసిన వ్యాఖ్యలను కేటీఆర్ ఖండించారు. బెళగావిలో జరిగిన ఓ సమావేశంలో శివానంద్ పాటిల్ మాట్లాడుతూ.. రైతాంగం ఏటా కరువు రావాలని కోరుకుంటున్నారని, దీనివల్ల ప్రభుత్వం నుంచి రుణమాఫీ పొందవచ్చని భావిస్తున్నార ంటూ చేసిన వ్యాఖ్యలకు సంబంధించిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. దీనిపై ఎక్స్ వేదికగా కేటీఆర్ స్పందించారు. రైతుల పట్ల కర్ణాటక మంత్రి చేసిన వ్యాఖ్యలు హాస్యాస్పదంగా ఉన్నాయన్నారు. ఎటువంటి దుర్భర పరిస్థితుల్లోనూ అన్నదాతలు కరువును కోరుకోరని ఆయన పేర్కొన్నారు.

**చేవెళ్ల నుంచి మళ్లీ పోటీ : రంజిత్‌రెడ్డి**

చేవెళ్ల లోక్‌సభ స్థానం నుంచి తాను మరోసారి బీఆర్ఎస్ అభ్యర్థిగా బరిలోకి దిగుతున్నానని ఎంపీ

వివరాలు 2లో..

# దళితులు ఓటు బ్యాంకు కాదు...

సీఎం రేవంత్ తో కేఏ పాల్ భేటీ



**సీకే న్యూస్ హైదరాబాద్ :** ప్రముఖ క్రైస్తవ మత ప్రబోధకుడు, ప్రజా శాంతి పార్టీ అధ్యక్షుడు కేఏ పాల్.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. పుష్పగుచ్ఛాలను ఇచ్చి క్రిస్మస్ విషెస్ తెలిపారు. రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తరువాత కేఏ పాల్ ఆయనను కలుసుకోవడం ఇదే తొలిసారి. మర్యాదపూరకంగానే కలిసినట్లు తెలుస్తోంది. ఈ సందర్భంగా వారి మధ్య ఎలాంటి రాజకీయాల ప్రస్తావన రాలేదని చెబుతున్నారు. జనవరి 30న జరిగే ప్రపంచ శాంతి సదస్సుకు రేవంత్ రెడ్డిని ఆహ్వానించినట్లు

వివరాలు 2లో..

# పేదలకు సేవ చేయడంలో క్రైస్తవులు ముందుంటారు

మోదీ అధికార నివాసంలో క్రిస్మస్ వేడుకలు

చిన్న వయసులో క్రైస్తవులతో సత్సంబంధాలు ఉండేవన్న మోదీ

ప్రతి ఒక్కరికి న్యాయం ఉండాలనేదే క్రీస్తు ఆశయమని వ్యాఖ్య

**సీకే న్యూస్ హైదరాబాద్ :** భారత ప్రధాని నరేంద్ర మోదీ క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్నారు. ఢిల్లీలోని తన నివాసంలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ... చిన్న వయసులో తనకు క్రైస్తవ మతస్తులతో మంచి సంబంధాలు ఉండేవని చెప్పారు. విద్య, వైద్య రంగంలో క్రైస్తవులు ఎన్నో సేవలందిస్తున్నారని కితాబుని చ్చారు. పేదలకు సేవ చేయడంలో క్రైస్తవులు ముందుంటారని చెప్పారు. ప్రతి ఒక్కరికి న్యాయం ఉండాలనేది ఏసు క్రీస్తు ఆశయ మని అన్నారు. దయ, కరుణ, సేవ అనే ఆదర్శాలతో జీవించాడని చెప్పారు. ఉన్నత విలువలు పాటిస్తూ వారసత్వ రక్షణపై మనందరం దృష్టి సారించాలని సూచించారు. సరస్పర సహకారం, సమన్వయంతో అందరం ముందుకు సాగుదామని పిలుపునిచ్చారు.



# సింగరేణి కార్మికులకు ఇంటి స్థలం ఇస్తాం

సింగరేణి దినోత్సవం రోజును సెలవుగా ప్రకటిస్తామని హామీ

ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామన్న మంత్రి



**సీకే న్యూస్ హైదరాబాద్ :** సింగరేణి కార్మికులకు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తీపి కబురు అందించారు. కార్మికులకు ఇంటి స్థలం ఇస్తామని, ఇల్లు కట్టుకోవడానికి రూ. 20 లక్షల వడ్డీలేని రుణం ఇప్పిస్తామని తెలిపారు. సింగరేణి దినోత్సవం రోజును

వివరాలు 2లో..

# లేనిపోని అనుమానాలతో నా టికెట్‌నే అమ్మకానికి పెట్టారు

వైసీపీపై ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు

సీఎం జగన్, వైసీపీ ప్రభుత్వంపై ఉదయగిరి ఎమ్మెల్యే చంద్రశేఖర్ రెడ్డి తీవ్ర ఆరోపణలు

జగన్ ఇక జన్మలో ముఖ్యమంత్రి కాలేరన్న టీడీపీ నేత

వివరాలు 2లో..

వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఉన్న గుణాలేవీ జగన్‌కు రాలేదని వ్యాఖ్య

**సీకే న్యూస్ హైదరాబాద్ :** ఇటీవలే టీడీపీలో చేరిన నెల్లూరు జిల్లా ఉదయగిరి ఎమ్మెల్యే మేకపాటి చంద్రశేఖర్‌రెడ్డి వైఎస్సార్‌సీపీ, జగన్ సర్కారుపై తీవ్ర విమర్శలు చేశారు. లేనిపోని అనుమానాలతో తన టికెట్‌నే సీఎం జగన్ అమ్మకానికి పెట్టారని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని జగన్ సర్వనాశనం చేశారని, ఆయన ఇక జన్మలో సీఎం కాలేరని విమర్శించారు. జగన్‌ను గెలిపించి తప్పు చేశామని మండిపడ్డారు. జగన్ లాంటి వారు రాష్ట్రాన్ని పాలిస్తే



# పొగమంచు మృత్యువై కమ్మేసి..

- మొదటి పేజీ తరువాయి

నుంచి మిర్యాలగూడ ఏరియా ఆస్పత్రికి బయలుదేరారు. వారు ప్రయణిస్తున్న వాహనం నిడమనూరు మండలం వేంపాడ్ శివారు సాయిబాబా విగ్రహం సమీపంలో ప్రమాదానికి గురైంది. ఆటోను ఎదురుగా వస్తున్న లారీ ఢీకొట్టింది. వాహనంలో ప్రయాణిస్తున్న శివ పెదనాన్న రమావత్ గన్యా(40), మేనత్త మూడావత్ బుజ్జి(38), బావ దూపావత్ నాగరాజు(28), డ్రైవర్ రమావత్ పాండు(29) అక్కడికక్కడే మృతిచెందారు. శివ తండ్రి ప్రభాకర్, పాలక్‌నాయక్, వినోద్ తీవ్రంగా గాయపడ్డారు. కాగా రంగారెడ్డి జిల్లాలో పొంగమంచు కారణంగా జరిగిన ప్రమాదంలో ఓ అయ్యప్ప భక్తుడు మృతిచెందాడు. నందిగామ మండలం తాటిగడ్డతండాకు చెందిన సురేందర్ నాయక్ (40) అయ్యప్ప మాల ధారణ చేశాడు. సోమవారం ఉదయం బైక్‌పై వెళుతుండగా గుర్తుతెలియని వాహనం ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో అతడు అక్కడికక్కడే మృతిచెందాడు. మేడ్చల్ జిల్లా శామీర్‌పేట మండలం తుర్కపల్లి వద్ద పొగమంచు కారణంగా దారి కనిపించక రెండు వాహనాలు ఎదురెదురుగా ఢీకొన్నాయి. అదృష్టవశాత్తు ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.

**సెలవులని సరదాగా కారులో వస్తే..**

పొగమంచు కారణంగా దారి కనిపించకపోవడంతో ఓ కారు చెరువులోకి దూసుకెళ్లింది. కారులో ప్రయాణిస్తున్న ఐదుగురిలో ఒకరు మృతిచెందగా మిగతావారంతా సురక్షితంగా బయటపడ్డారు. ఈ ఘటన వికారాబాద్ జిల్లాలో జరిగింది. ఏపీలోని అనకాపల్లి జిల్లా, దేవరంపల్లి మండలం మామిడిపల్లికి చెందిన గుణశేఖర్(24), వైజాగ్ భీమిలికి చెందిన కె. సాగర్, రఘుపతి, చిత్తూరు జిల్లా నగరికి చెందిన పూజిత, తూర్పు గోదావరి జిల్లా నిడదవోలు, సింగవరానికి చెందిన మోహన్ స్నేహితులు... వీరంతా హైదరాబాద్‌లో ఓ ప్రైవేటు కంపెనీలో సాఫ్ట్‌వేర్ ఉద్యోగులుగా పనిచేస్తున్నారు. వరుస సెలవులు ఉండటంతో వికారాబాద్‌కు వెళ్లి గడుపుదామనుకున్నారు. ఆదివారం తెల్లవారు జామున 3.30 గంటలకు మోహన్ కారులో బయలుదేరారు. వికారాబాద్ సమీపంలోకి రాగానే విపరీతంగా మంచు కురుస్తుడటంతో రోడ్డు కన్పించలేదు. శివారెడ్డిపేట సమీపంలో తెల్లవారు జామున 5.30కు పక్కనే ఉన్న చెన్న శివసాగర్ అనే చెరువులోకి కారు దూసుకుపోయింది. డ్రైవింగ్ చేస్తున్న మోహన్, పూజిత, రఘుపతి, సాగర్ అతికష్టమ్మీద కారులోంచి బయటపడి ఒడ్డుకు చేరుకున్నారు. గుణశేఖర్ నీట మునిగి గల్లంతయ్యాడు. ప్రమాద ఘటన తెలిసి ఆవైపు వెళ్లే వాహనదారులు తమ వాహనాలను ఆపి.. చోద్యం చూశారే తప్ప ఆపదలో ఉన్నవారిని ఆదుకునే ప్రయత్నం చేయలేదు. తమ స్నేహితుడు గుణశేఖర్‌ను రక్షించాలంటూ మిగతా నలుగురు ఆర్తనాదాలు చేసినా ఏమీ పట్టనట్లుగా చూస్తూ ఉండి పోయారు. గుణశేఖర్ తనను కాపాడాలంటూ వేడుకుంటున్న వీడియో ఒడ్డున ఉండి వీడియో తీసే వారి ఫోన్‌లో రికార్డయింది. ఈ వీడియో సోషల్ మీడియాలో వైరల్ అయింది. కాగా ఘటనాస్థలానికి పోలీసులొచ్చి గుణశేఖర్ మృతదేహాన్ని గత ఈతగాళ్లతో బయటకు తీయించారు. అంతకుముందు హైదరాబాద్ నుంచి వికారాబాద్ వెళుతున్న స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ ఘటనాస్థలి వద్ద ఆగి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. గల్లంతైన యువకుడి ఆచూకీ కనుక్కునేందుకు గజ ఈతగాళ్లతో గాలింపు ముమ్మరం చేయాలని పోలీసులను ఆదేశించారు.

# కాళేశ్వరం లోపాలపై నజర్

- మొదటి పేజీ తరువాయి

ఇందుకోసం వారం రోజులుగా మాజీ ఇంజనీర్లు, ఇతర నిపుణులు కలిసి ఓ ప్రజెంటేషన్‌ను రూపొందించారు. అంబేద్కర్ ప్రాణహిత ప్రాజెక్టు స్థానంలో కాళేశ్వరం కట్టడం వల్ల జరిగిన నష్టం, ప్రాణహిత కట్టి ఉంటే ఏ మేరకు మేలు జరిగేదన్న అంశాలను మంత్రులు వివరించనున్నారు. రూ.లక్ష కోట్లకుపైగా వెచ్చించి కడుతోన్న కాళేశ్వరంతో కొత్తగా ఎంత ఆయకట్టుకు నీళ్లిచ్చారు? కాళేశ్వరం కింద ఒక్కో ఎకరాకు నీళ్లు ఇవ్వడానికి అయ్యే వ్యయం ఎంత? వంటి అంశాలను ప్రస్తావించనున్నారు. ప్రాజెక్టు హెడ్‌వర్క్‌లు పూర్తి చేసిన తర్వాత ఏ మేరకు నీటిని ఎత్తిపోశారు? ఏ మేరకు సముద్రంలో వదిలేశారు? వంటి వివరాలను బయటపెట్టనున్నారు. కాళేశ్వరం నిర్మాణం, డిజైన్, నిర్వహణలో లోపాలతోపాటు గత ప్రభుత్వ తప్పిదాలను వెల్లడించనున్నారు. గత అక్టోబరు 21వ తేదీన మేడిగడ్డ బ్యారేజీ కుంగిపోగా, ఆ మరుసటి రోజే అన్నారం బ్యారేజీ సీపేజీలో బుంగలు ఏర్పడిన విషయం తెలిసిందే. వీటిని పరిశీలించిన జాతీయ డ్యామ్ సేఫ్టీ అథారిటీ(ఎన్‌డీఎసఏ).. ఈ బ్యారేజీలు ఏ మాత్రం సురక్షితం కావని, డి జైన్ చేసిన విధంగా నిర్మాణం జరగలేదని, నిర్వహణ లోపాలున్నాయని స్పష్టం చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో మేడిగడ్డపై మంత్రుల బృందం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇవ్వనుండడం ప్రాధాన్యత సంతరించుకుంది. అనంతరం అన్నారం, సుందిళ్ల బ్యారేజీలను సైతం మంత్రుల బృందం సందర్శించి, లోపాలపై సమీక్షించనుంది. సమావేశంలో నిర్మాణ సంస్థలకు చెందిన ప్రతినిధులతోపాటు సబ్‌కాంట్రాక్టర్లు, నిర్మాణంతో సంబంధం ఉన్న అధికారులు పాల్గొనేలా చూడాలని ఈఎన్‌సీ(జనరల్)ని మంత్రి ఉత్తమ్ ఆదేశించారు. మీడియా సమక్షంలోనే పవర్‌పాయింట్ ప్రజెంటేషన్ నిర్వహించేలా ఏర్పాట్లు చేస్తున్నారు.

# ఓటమితో కుంగిపోవద్దు

- మొదటి పేజీ తరువాయి

రంజిత్‌రెడ్డి తెలిపారు. తనను అక్కడినుంచి మళ్లీ పోటీ చేయాలని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెప్పినట్లు మీడియాకు వెల్లడించారు. బీఆర్ఎస్ ఖాళీ అవుతుందంటూ కాంగ్రెస్, బీజేపీ చేస్తున్న అసత్య ప్రచారాన్ని తిప్పికొట్టేందుకు తామంతా కృషి చేస్తామన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిన స్థానాలపై ప్రత్యేక దృష్టి పెడతామని చెప్పారు.

# లేనిపోని అనుమానాలతో నా టికెట్‌నే అమ్మకానికి పెట్టారు

- మొదటి పేజీ తరువాయి

ప్రజలు బాగుపడరని, సీఎం పదవి భగవంతుడు ఇచ్చిన వరమని గ్రహించాలని, జగన్ ఇక జన్మలో ముఖ్యమంత్రి కాలేరని చంద్రశేఖర్ రెడ్డి విమర్శించారు. ఏపీలో అక్రమ కేసులు, అన్యాయాలను ఇక భరించలేమని వైసీపీ సర్కారుపై ఆయన ధ్వజమెత్తారు. బటన్లు నొక్కడమే లక్ష్యంగా పెట్టుకుని రాష్ట్రాన్ని నాశనం చేస్తే ఎలా అని మండిపడ్డారు. రాష్ట్రంలో ఎటుచూసినా అభివృద్ధి కానరావడంలేదని, జగన్ చుట్టూ ఉండేవారు, సలహాదారులు ఎవరికివారే దోచుకుంటుకున్నారని ఆరోపించారు. కడపలో మాజీ మంత్రి వీరారెడ్డి వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం మీడియాతో మాట్లాడారు. మాజీ సీఎం వైఎస్ రాజశేఖర్ రెడ్డికి ఉన్న గుణాలేవీ జగన్‌కు రాలేదని తీవ్రంగా విమర్శించారు. రుషికొండలో భవనాలను సరదాగా కట్టుకున్నట్లు అనిపిస్తోందని, నాయకుడికి తీవ్రమైన ధనదాహం ఉండకూడదని చంద్రశేఖర్ రెడ్డి అన్నారు. టీడీపీకి రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాల్లో ఆదరణ పెరుగుతోందని, వచ్చే ఎన్నికల్లో టీడీపీ అధికారంలోకి రాకుంటే ప్రజలు గుండు కొట్టించుకోవాల్సిందేనని ఆయన అన్నారు. ఉదయగిరిలో తాను డబ్బులు తీసుకుంటున్నానంటూ జగన్ అన్నారని, సంపాదించడానికి ఉదయగిరిలో ఏముందని చంద్రశేఖర్ రెడ్డి ప్రశ్నించారు. తాను నాలుగు సార్లు ఎమ్మెల్యేగా గెలిచానని, అయినా తన గ్రాఫ్ బాగా లేదంటూ సీఎం జగన్ తనను కించపరిచారని, నియోజకవర్గంలో పార్టీ బలోపేతానికి ఎంతగానో కృషి చేశానని అన్నారు.

# సింగరేణి కార్మికులకు ఇంటి స్థలం ఇస్తాం

- మొదటి పేజీ తరువాయి

సెలవుగా ప్రకటిస్తామని చెప్పారు. కార్మికుల వైద్యం కోసం సూపర్ స్పెషాలిటీ ఆసుపత్రిని నిర్మిస్తామని హామీ ఇచ్చారు. సింగరేణిలో ఖాళీగా ఉన్న ఉద్యోగాలను భర్తీ చేస్తామని, ఎలాంటి ఖర్చు లేకుండా కారుణ్య నియామకాలను చేపడతామని చెప్పారు. కార్మికుల న్యాయబద్ధమైన డిమాండ్లను పరిష్కరిస్తామని తెలిపారు. కాంగ్రెస్ అనుబంధ కార్మిక సంఘం ఐఎన్టీయూసీ తరపున కొత్తగూడెంలో ఆయన ప్రచారాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ మేరకు హామీలు ఇచ్చారు.

పెద్దపల్లిలో మంత్రి శ్రీధర్ బాబు ప్రచారాన్ని నిర్వహిస్తూ... కాంట్రాక్టు కార్మికుల సమస్యల పరిష్కారానికి హైపవర్ కమిటీ వేస్తామని చెప్పారు. కార్మికుల సొంతింటి కలను నెరవేరుస్తామని హామీ ఇచ్చారు. సింగరేణిలోని ఉద్యోగాలను భర్తీ చేస్తామని చెప్పారు. ఐఎన్టీయూసీని గెలిపించాలని కార్మికులను కోరారు.

## మరో మూడు నాలుగు రోజులు చలి తీవ్రత ఉండే అవకాశం

తెలంగాణ రాష్ట్రంలో మరో మూడు నాలుగు రోజుల పాటు చలి తీవ్రత అధికంగా ఉండే అవకాశముందని, 11 డిగ్రీల నుంచి 15 డిగ్రీలు నమోదయ్యే అవకాశముందని వాతావరణ శాఖ హెచ్చరించింది. ఈ క్రమంలో మూడు రోజుల పాటు రాష్ట్రంలో ఎల్లో అలర్ట్‌ను జారీ చేసింది. ఉత్తర, ఈశాన్య దిశ నుంచి వీస్తున్న గాలుల కారణంగా చలి ప్రభావం ఎక్కువగా ఉందని పేర్కొంది. రాష్ట్రంలో చలితీవ్రత పెరుగుతోంది. ఆదివారం రాత్రి ఉష్ణోగ్రతలు బాగా తగ్గిపోయాయి. రాష్ట్రంలోని వివిధ జిల్లాల్లో ఉష్ణోగ్రతలు పదికి దిగువకు పడిపోయాయి. సంగారెడ్డి జిల్లా కోహీర్‌లో అత్యల్పంగా 7.4 డిగ్రీల ఉష్ణోగ్రత నమోదయింది. ఆసిఫాబాద్ 8, గిన్నెదరి 8, బేల 9.1, బజార్‌హత్నూర్ 9.3, నిర్మల్ 9.5 డిగ్రీల కనిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదయ్యాయి. హైదరాబాద్ జంట నగరాల్లో అత్యల్పంగా 15 డిగ్రీల ఉష్ణోగ్రతలు నమోదవుతున్నాయి.

## దళితులు ఓటు బ్యాంకు కాదు...

- మొదటి పేజీ తరువాయి

కేఏ పాల్ తెలిపారు. గ్లోబల్ పీస్ సదస్సుకు కావాల్సిన అనుమతులను సైతం మంజూరు చేయాల్సిందిగా కేఏ పాల్ కోరారు. రాష్ట్రంలో నివసించే క్రైస్తవ సామాజిక వర్గాల వారు ఎదుర్కొంటోన్న కొన్ని అంశాలను రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం. జనాభా నిష్పత్తి ప్రాదిపదికన క్రైస్తవులకు రాజకీయ ప్రాతినిథ్యాన్ని కల్పించాల్సిన అవసరం ఉందని కేఏ పాల్ సూచించినట్లు చెబుతున్నారు. దీని ఆధారంగా వచ్చే ఏడాది జరిగే లోక్‌సభ ఎన్నికల్లో టికెట్లను కేటాయించాలని విజ్ఞప్తి చేశారని తెలుస్తోంది. దళితులను ఓటు బ్యాంకుగా చూడకుండా వారి సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి చేయాలని కోరినట్లు సమాచారం. దళిత బంధు పథకాన్ని సమర్ధవంతంగా అమలు చేసేలా చర్యలు తీసుకోవాలని, మరింత మందిని లబ్దిదారులుగా చేర్చాలని కోరినట్లు తెలుస్తోంది. ఎలాంటి అవకతవకలకు అవకాశం ఇవ్వకుండా దళిత బంధు పథకాన్ని అమలు చేయడంతో పాటు క్రైస్తవుల సంక్షేమంపై దృష్టిం సారించాలని కోరినట్లు చెబుతున్నారు. దీర్ఘకాలంగా అపరిష్కృతంగా ఉంటూ వస్తోన్న కొన్ని డిమాండ్లను రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారని, వాటిని వీలైనంత త్వరగా పరిష్కరించాలని విజ్ఞప్తి చేయగా.. దీనికి రేవంత్ రెడ్డి సానుకూలంగా స్పందించినట్లు తెలుస్తోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన కొన్ని తప్పులను సవరించాల్సిన అవసరం ఉందని కేఏ పాల్ అభిప్రాయపడ్డారు.

## ఓటమితో కుంగిపోవద్దు... ఓడిపోయినవారే అసెంబ్లీ ఇంఛార్జ్‌లు

అసెంబ్లీ ఎన్నికల్లో ఓటమితో ఏమాత్రం కుంగిపోవద్దని... ఓడిపోయిన బీఆర్ఎస్ అభ్యర్థులే నియోజకవర్గ ఇంఛార్జులని... తమ తమ నియోజకవర్గాల్లో విస్తృతంగా పర్యటించాలని మాజీ మంత్రి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పార్టీ కేడర్‌కు సూచించారు. సోమవారం ఆయన చేవెళ్ల లోక్ సభ నియోజకవర్గం నేతలతో సమావేశమయ్యారు. ఈ భేటీలో ఎంపీ రంజిత్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా కేటీఆర్ మాట్లాడుతూ... లోక్ సభ ఎన్నికలకు సమాయత్తం కావాలని పిలుపునిచ్చారు. అసెంబ్లీ నియోజకవర్గాలవారీగా సమావేశాలు నిర్వహించుకోవాలని, పార్టీని బలోపేతం చేయాలన్నారు. జనవరి 26వ తేదీలోగా సమావేశాలు పూర్తి చేసుకోవాలన్నారు. సమావేశం అనంతరం ఎంపీ రంజిత్ రెడ్డి మాట్లాడుతూ... తనను చేవెళ్ల ఎంపీగా పోటీ చేయమని కేటీఆర్ చెప్పారని, గెలుపే లక్ష్యంగా పని చేయాలని దిశానిర్దేశనం చేశారన్నారు. అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయినందున ఇక బీఆర్ఎస్ ఖాళీ అవుతోందని బీజేపీ, కాంగ్రెస్ పార్టీలు అసత్య ప్రచారం చేస్తున్నాయని, దీనిని తిప్పికొట్టాలని సూచించినట్లు తెలిపారు. అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఓడిన స్థానాలపై ఈ లోక్ సభ ఎన్నికల్లో ప్రత్యేక దృష్టి సారిస్తామన్నారు.

## తెలంగాణలో అల్ఫాజోలం డ్రగ్ తలనొప్పిగా మారింది.. కొకైన్ కంటే ప్రమాదకరం: సందీప్ శాండిల్య

**అల్ఫాజోలం అక్రమంగా తరలిస్తున్నవారిని ఉపేక్షించేది లేదన్న సందీప్ శాండిల్య**

**ఇటీవల వరుసగా అల్ఫాజోలంను స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడి**

**హైదరాబాద్‌లో 66 కేసులు నమోదయ్యాయన్న సందీప్ శాండిల్య**

తెలంగాణలో అల్ఫాజోలం తలనొప్పిగా మారిందని, ఇది మాదకద్రవ్యాల్లోని కొకైన్ కంటే ప్రమాదకరంగా తయారయిందని టీఎస్ న్యాబ్ డైరెక్టర్ సందీప్ శాండిల్య అన్నారు. అల్ఫాజోలం అక్రమంగా తరలిస్తున్నవారిని ఉపేక్షించేది లేదన్నారు. ఇటీవల 3.14 కోట్ల రూపాయల విలువ చేసే 31.42 కిలోల అల్ఫాజోలంను నాగర్ కర్నూలు జిల్లాలో పట్టుకున్నట్లు తెలిపారు. ఆ తర్వాత రెండు రోజుల క్రితం జిన్నారంలో 14 కిలోల నార్డజెపమ్ డ్రగ్‌ను పట్టుకున్నట్లు తెలిపారు. మరో కేసులో సూరారం పరిధిలో నరేందర్ అనే వ్యక్తి నుంచి పది కిలోల అల్ఫాజోలంను స్వాధీనం చేసుకున్నామన్నారు. మరో కేసులో విధుల నుంచి తొలగించిన ఏఆర్ కానిస్టేబుల్ ఇలాంటి దందాలో ఉన్నట్లు గుర్తించినట్లు తెలిపారు. హైదరాబాద్‌లో అల్ఫాజోలంకు సంబంధించి 66 కేసులు నమోదయినట్లు తెలిపారు.

# దాతృత్వం చాటుకున్న ఏనుగు రవీందర్ రెడ్డి

- అనారోగ్యంతో బాధపడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఊదరి సంజీవ కు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేత



**సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) డిసెంబర్ 25:**చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఊదరి సంజీవ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి మానవతా దృక్పథంతో 5000వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ధర్మోజి గూడెం గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని, ధర్మోజిగూడెం గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజి సతీష్, ఐతరాజు శ్రీకాంత్, జంగం సందీప్ ఊదరి రాజ్ కుమార్, ఊదరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

# మాజీ ప్రధాని వాజ్ పేయి జన్మదిన సందర్భంగా ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ..





**సికే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 25:**మాజీ ప్రధాని భారతరత్న అటల్ బిహారీ వాజ్ పేయి జన్మదినం సందర్భంగా సోమవారం రోజున బిజెపి కమిటీ సభ్యులు పసుపునురి వీరేశం ఆధ్వర్యంలో స్థానిక ప్రభుత్వ అసుపత్రిలో రోగులకు పండ్ల పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో బిజెపి రాష్ట్ర నాయకులు పడాల శ్రీనివాస్ మరియు బడుగు జహంగీర్, తోట మల్లయ్య,కటకం రాజు, నందం,పత్తి రాములు,కళ్లెం రాజు,కటకం వెంకటేష్,సృజన్, మక్సుద్ తదితరులు పాల్గొన్నారు...

# భద్రాచలం బీజేపీ ఆధ్వర్యంలో అటల్ బిహారీ వాజ్‌పేయి జయంతి వేడుకలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,** భారత రత్న అవార్డు గ్రహీత, గౌరవనీయులు దివంగత మాజీ ప్రధానమంత్రి అటల్ బీహారి వాజ్ పేయి జయంతి కార్యక్రమం బీజేపీ భద్రాచలం మండల అధ్యక్షులు ములిశెట్టి రామ్మోహన్ రావు అధ్యక్షతన భద్రాచలం బస్టాండ్ సెంటర్లో నిర్వహించారు.

ఈ సందర్భంగా బీజేపీ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ కుంజా ధర్మారావు మాట్లాడుతూ దేశానికి సుపరిపాలన అంటే ఎలా ఉంటుందో చూపించిన ప్రధాని, అవసరం అయితే ప్రతిపక్షంలో కూర్చుంటాం కానీ అధికారం కోసం దిగజారం అని ఒక్క ఓటు తేడా తో ప్రభుత్వాన్ని కోల్పోయి తిరిగి ప్రజా తీర్పు కోరిన ఆదర్శ నాయకుడు, ప్రపంచ దేశాల ఆంక్షల బెదిరింపులు లెక్క చేయకుండా ప్రోక్రాన్ లో అణు పరీక్షలు నిర్వహించిన ధైర్య వంతుడు, కాశ్మీర్ నుండి కన్యా కుమారి వరకు దేశం నలుమూలల స్వర్ణ చతుర్భుజ్ జాతీయ రహదారుల రూపకర్త, గ్రామాలను ప్రధాన మంత్రి గ్రామ సడక్ యోజన ద్వారా దేశం లోని అన్ని గ్రామాలను రహదారులు నిర్మించి పట్టణాలకు అనుసంధానం చేసిన మహనీయుడు మాజీ ప్రధాని అటల్ బిహారి వాజ్ పేయి అని ఆయన సేవలను కొనియాడారు. నాయకులకు జిల్లా కార్యదర్శి నిడదవోలు నాగబాబు ఆధ్వర్యంలో స్వీట్స్ పంచారు.

ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి చెల్లు బోయిన వెంకన్న, ట్రిపుల్ ఎక్స్ చక్రవర్తి, జిల్లా మహిళా మోర్చా కార్యవర్గ సభ్యురాలు ముక్కెర కోటేశ్వరి, ఓబీసీ మోర్చా జిల్లా కార్యదర్శి పిసి కేశవ్, మండల ఉపాధ్యక్షులు ముత్యాల శ్రీనివాస్, గడ్డం శ్రీహరి, సూరత్ సుదర్శన్, ఓబీసీ మోర్చా మండల అధ్యక్షులు దేవరపల్లి వెంకటేశ్వర్లు, యువ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు ములిశెట్టి నిఖిల్, యువమోర్చా మండల అధ్యక్షుడు అన్నం హరీష్, సీనియర్ నాయకులు ఆవుల సుబ్బారావు, పసుమర్తి సతీష్, సమీర, కొంజర్ల ముక్తేశ్వరరావు, అల్లాడి వెంకట సుబ్బారావు, కనసాని శ్రీనివాస్, చెంగల ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో మంత్రులు పొంగులేటి, తుమ్మల



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** నగరంలోని చర్చికాంపౌండ్ లోని సీఎస్ఐ చర్చి లో జరిగిన క్రిస్మస్ వేడుకల్లో తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తెలంగాణ వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు పాల్గొని

ప్రత్యేక ప్రార్థన ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ఫాదర్, బిషప్ లు ఈ సందర్భంగా ఇద్దరి మంత్రులకు ఆశీర్వచనలను అందచేశారు. ఈ సందర్భంగా మంత్రులు మాట్లాడుతూ ముందుగా క్రైస్తవ సోదరులకు ప్రత్యేకంగా క్రిస్మస్ పర్వదిన శుభాకాంక్షలు తెలిపారు. యేసు క్రీస్తు చల్లని చూపు తెలంగాణ ప్రజలు, ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల మీద ఉండాలని ప్రత్యేక ప్రార్థనలు చేసినట్లు తెలిపారు.

# ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తాం..

- మండల ముఖ్య కార్యకర్తల సమావేశం..
- సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్..




**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్), డిసెంబర్ 25,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కరకగూడెం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండలంలోని ముఖ్య కార్యకర్తలతో సమావేశం నిర్వహించిన మండల అధ్యక్షులు సయ్యద్ ఇక్బాల్ హుస్సేన్ ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,

తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని, ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తామని అన్నారు..

కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా పనిచేసిన కార్యకర్తల కు, కాంగ్రెస్ పార్టీని ఆశీర్వదించిన ప్రజలందరికీ మరొక సారి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారెంటీలలో అమలు చేసేటటువంటి పథకాలకు అర్హులైన వారు 28 తారీకు నుంచి దరఖాస్తు చేసుకోవాలని అన్నారు. అదేవిధంగా మండలంలోని గ్రామ పంచాయతీల పరిధి లో ఉన్న పలు సమస్యలను గ్రామ కమిటీ వారు ప్రజల ద్వారా సేకరించి అధిష్టానానికి తెలియజేయాలని సూచించారు. తెలంగాణలో ఈ పది సంవత్సరాల అరాచక పాలనలో ప్రజలందరూ ఇబ్బందులు పడ్డారని, ఇప్పుడు కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ప్రతి పేద బడుగు బలహీన వర్గాల ప్రజలకు ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని అన్నారు.. ఈ కార్యక్రమంలో బట్టపల్లి సర్పంచ్, నియోజకవర్గ నాయకులు తొలెం నాగేశ్వరరావు, రేగళ్ల సర్పంచ్ కుంజ వసంతరావు, ఉప సర్పంచ్ బాడిశ లక్ష్మీనారాయణ, చిరుమళ్ళ ఉప సర్పంచ్ కోరం వెంకటేశ్వర్లు, మండల కిసాన్ కాంగ్రెస్ నాగ బండి వెంకటేశ్వర్లు, మండల యువజన అధ్యక్షులు కునుసోత్ సాగర్, మండల మహిళా అధ్యక్షురాలు చందా వెంకటరత్నమ్మ, కార్యదర్శులు షేక్ రఫీ, చంద నాగేశ్వరరావు, మండల నాయకులు ఎర్ర సురేష్, భూక్య అర్జున్, తోలెం నారాయణ, కోరగట్ల విశ్వనాథం, కార్యకర్తలు, మహిళలు యువకులు, తదితరులు పాల్గొన్నారు..

# శివాలయ పునర్నిర్మాణ కమిటీ సమావేశం.



**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబరు 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెలువర్తి గ్రామంలో శివాలయ పునర్నిర్మాణ కమిటీ సమావేశం సోమవారం గ్రామ మాజీ సర్పంచ్ మల్లం శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ గ్రామంలోని పురాతన శివాలయ పునర్నిర్మాణానికి రాష్ట్ర దేవాదాయ శాఖ నుండి 50 లక్షల రూపాయలు మంజూరు అయ్యాయని, దేవాలయ పునర్నిర్మాణానికి గ్రామ ప్రజలంతా భాగస్వామ్యం కావాలని వారన్నారు. శివాలయ పునర్నిర్మానంతో పాటు దేవాలయంలో కళ్యాణ మండపం, ప్రహరి గోడ నిర్మాణం తదితర అభివృద్ధి పనుల కోసం గ్రామంలోని అన్ని కులాల నుండి సభ్యులతో ఒక కమిటీని ఎన్నుకోవడానికి సమావేశం నిర్వహించినట్లు వారు తెలిపారు. ఈ కమిటీలో సభ్యులు దేవాలయ పునర్నిర్మాణంలో భాగస్వామ్యం కావాలని పలువురు అన్నారు. ఈ కార్యక్రమంలో సిట్టోజు వెంకట్ నారాయణ చారి, నరసింహ చారి, గంజి రామకృష్ణ, శీలోజు అంజయ్య, బూడిద బిక్షమయ్య, బూడిద ఈదయ్య, మల్లం సాలయ్య, గంజి అశోక్, ఆలకుంట్ల కృష్ణ, బోదాసు దుర్గయ్య, బైరు సైదులు గౌడ్, ఎడవెల్లి నరసింహ, దుడ్డు రమేష్, మారబోయిన అంజయ్య, చెవ్వ మధు, వినీత్ గౌడ్, మహేందర్ గౌడ్, ఉపేందర్, బొజ్జ కిష్టయ్య, అశోక్ ముదిరాజ్, పిట్టల గణేష్, పిట్టల రాజు తదితరులు పాల్గొన్నారు.

# క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న చర్ల మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,** చర్ల మండలం లోని లక్ష్మీ కాలనీ లోని చర్చిలో ఏర్పాటు చేసిన క్రిస్మస్ వేడుకల్లో కాంగ్రెస్ పార్టీ నాయకులు చీమల మర్రి మురళీకృష్ణ, దేవభక్తుని రామకృష్ణ , చర్ల ఉపసర్పంచ్ సీరిపురపు శివ లక్ష్మి నారాయణ, తోటమళ్ళ వరప్రసాద్ పాల్గొని క్రిస్టమస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మురళీకృష్ణ మాట్లాడుతూ క్రైస్తవ సోదరులు అందరూ సంతోషంతో క్రిస్మస్ పండుగ నిర్వహించుకోవాలని క్రీస్తు పుట్టిన రోజున క్రైస్తవ సోదరులు అత్యంత ఘనంగా క్రిస్మస్ జరుపుకోవడం ఆనవాయితీగా వస్తుందని అన్నారు.తెలంగాణ రాష్ట్రం సుభిక్షంగా ఉండాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని ఏసు క్రీస్తుకు ప్రార్థనలు చేయాలని క్రైస్తవులను కోరారు ఈసందర్భంగా కేక్ కట్ చేసి క్రైస్తవ సోదర సోదరీమణులకు క్రిస్మస్ పండుగ శుభాకాంక్షలు తెలిపారు, అనంతరం కాంగ్రెస్ పార్టీ నాయకులకు చర్చ్ కమిటీ సన్మానం చేసారు. ఈ కార్యక్రమంలో చర్చ్ ఫాస్టర్ వాసం రాజు,పునెం ముకేష్, సొడి ముత్తయ్య, మడివి శేఖర్,వాసం రాజు, సోడి లక్ష్మి,వాసం అరుణ తదితరులు పాల్గొన్నారు.

# సిటీ స్టైల్ జిమ్ కు చెందిన క్రీడాకారునికి బంగారు పతకం.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,**ముంబైలో ఈనెల 21 నుంచి 25 వరకు జరిగిన జాతీయస్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీలలో భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కు చెందిన గాలి రామ్మోహనరావు 105 కేజీల మాస్టర్స్ విభాగంలో బంగారు పతకం సాధించగా, సరియం భరత్ కుమార్, 59 కేజీల జూనియర్స్ విభాగంలో, కాంస్య పతకం సాధించి నట్లు, భద్రాచలం సిటీ స్టైల్ జిమ్ కోచ్ జీవి రామిరెడ్డి తెలిపారు. ఈ గెలుపొందిన క్రీడాకారులు మాట్లాడుతూ, జిమ్ కోచ్ జివి రామిరెడ్డి ఇచ్చిన కటోర శిక్షణ వల్లనే ఈ విజయం సాధించినట్లు గెలుపొందిన క్రీడాకారులు తెలిపారు. గెలుపొందిన క్రీడాకారులను, పట్టణంలోని పలు క్రీడా సంఘాలు, క్రీడా సంఘాల, నాయకులు, పలువురు రాజకీయ నాయకులు, గ్రీన్ భద్రాద్రి టీం,, భోగాల శ్రీనివాస్ రెడ్డి, భద్రాచలం పట్టణ ప్రముఖ సంఘ సేవకులు, గాదె మాధవరెడ్డి, నేషనల్ పవర్ లిఫ్టర్, మహంతి వెంకటకృష్ణాజీ ( సుధా జ్యువెలర్స్ అధినేత ), గుగులోతు శోభన్ నాయక్,.( ఫారెస్ట్ డిప్యూటీ రేంజర్ ), ప్రముఖ వ్యాపారవేత్త భాగాల వీరారెడ్డి, గోల్డ్ యూనియన్ ప్రెసిడెంట్, ఇజ్జడ ప్రభాకర్, మరియు సిటీ స్టైల్ జిమ్ సభ్యులు అభినందిచారు.

# సొంత నిధులతో నూతన శ్రీరాముని గుడి నిర్మిస్తున్న గంధ మల్ల బాలయ్య మల్లమ్మ కుటుంబ సభ్యులు.



**సీకే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 25.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని లింగరాజు పల్లి గ్రామంలో నూతనంగా శ్రీరాముని గుడి నిర్మాణము గంధ మల్ల బాలయ్య మల్లమ్మ కుటుంబ సభ్యులు సొంత నిధులతో నిర్మిస్తున్నారు. ప్రతిరోజు ఉదయం 7 గంటలకు వచ్చి సాయంత్రం ఏడు గంటలకు కూలీలతో పని చేస్తూ పర్యవేక్షణ చేస్తూ దగ్గర ఉండి కుటుంబ సభ్యులు భార్య భర్తలు అందరూ పనిలో నిమిత్తమై సాయంత్రం వరకు గుడినిర్మాణంలో నిమగ్నమై పనిచేస్తున్నారు వారికి గ్రామ ప్రజలు భక్తులు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినారు.

# శంకర్పల్లి మున్సిపల్ శంకర్పల్లి గ్రామంలో అయ్యప్ప దేవస్థానంలో ఘనంగా పూజలు చేసిన భక్తులు.

**సీ కే న్యూస్ :** ఈరోజు శంకర్పల్లి మున్సిపల్ శంకర్పల్లి గ్రామంలో అయ్యప్ప స్వామి దేవస్థానంలో ఘనంగా పూజ మరియు అన్నదాన కార్యక్రమం చేసిన బద్దం కృష్ణారెడ్డి పూజలో పాల్గొన్న కాంగ్రెస్ నాయకులు భీమ్ భరత్ రామచంద్రారెడ్డి మాధవరెడ్డి శ్రీకాంత్ రెడ్డి వీరారెడ్డి జనార్ధన్ రెడ్డి శరత్ రెడ్డి ఇతరులు భక్తులు పాల్గొని భారీ సంఖ్యలో పాల్గొన్నారు కాంగ్రెస్ సీనియర్ నాయకులు భీమ్ భరత్ మాట్లాడుతూ ప్రజలందరికీ కాంగ్రెస్ ప్రభుత్వం నుంచి అన్ని హామీలు వస్తాయని అందరూ సంతోషంగా ఉండాలని చెప్పారు




# మీ సమస్యల పరిష్కారానికి సీఎం పక్కన కూర్చోనైనా సంతకం పెట్టిస్తాను

### మంత్రి పొంగులేటి హామీ...

సికె న్యూస్ ప్రతినిధి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా...

- సింగరేణిఎన్నికల ప్రచార కార్యక్రమంలో ఇల్లందులో మంత్రి పొంగులేటి కామెంట్స్....
- సింగరేణి వ్యాప్తంగా... ఒక్కచోట మినహా అన్నిచోట్ల కాంగ్రెస్ ఎమ్మెల్యేలు విజయం సాధించారు... కార్మికుల గుండెల్లో కాంగ్రెస్ ఉంది
- సింగరేణి ఎన్నికల్లోను ఐ ఎన్ టి యూ సి ని గెలిపించాలి
- 2017 నుండి సింగరేణి కార్మికుల సమస్యల పట్ల నాకు అవగాహన ఉన్నది...
- గతంలోనే జరగాల్సిన ఎన్నికలను గత ప్రభుత్వం ఓటమి భయంతో ఎన్నికలు జరపలేదు...
- గత ప్రభుత్వం అవకతవకలతో కార్మికులను పట్టించుకోలేదు...
- గత ప్రభుత్వం మాటలు మీతో పాటు నేను కూడా నమ్మి మోస పోయాను
- నేడు వచ్చిన ప్రభుత్వంలో నేను కీలక మంత్రి పదవి లో ఉన్నాను... మీ సమస్యల పరిష్కారానికి సీఎం పక్కన కూర్చోనైనా సంతకం పెట్టిస్తాను
- గత ఐదు సంవత్సరాలలో సింగరేణి గనులు కనుమరుగై కార్మికుల సంఖ్య తగ్గుతూ వచ్చింది
- మా మేనిఫెస్టోలో పెట్టిన రెండు లక్షల ఉద్యోగాల కల్పనలో సింగరేణి ఉద్యోగాలు కూడా భర్తీ చేస్తాం




- ఇల్లందులో జేకే ఓ సి విస్తరణ లో ఇక్కడ కార్మికులు బదిలీ కాకుండా... ఇంకొక మైనింగ్ ఫిట్3 తో కార్మికులు ఇక్కడే విధుల్లో ఉండేలా చూస్తాం
- కార్మికుల సొంతింటి కల కోసం వడ్డీ లేని రుణాలు ఇప్పిస్తామని కృషిచేసిన గత ప్రభుత్వం సహకరించలేదు
- కార్మికులకు వైద్యం కోసం మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేస్తాం
- కార్మికుల న్యాయమైన డిమాండ్లు ఈ ప్రభుత్వ హయాంలో పరిష్కరిస్తాం
- పోరాటాలు చేశాం ...అని చెప్పుకొనే కార్మిక సంఘాలు ఇంకా ఉండవు...
- 20 సంలు ప్రభుత్వంలో కి వచ్చేది కాంగ్రెస్ పార్టీనే
- కారుణ్య నియామకాలు కోసం కార్మికులు లక్షలు ఇచ్చే పరిస్థితి ఉండేది... ఇకనుంచి ఒక్క రుపాయి ఖర్చు పెట్ట కుండ కారుణ్య నియామకాలు చేస్తాం

## జంగారెడ్డిపల్లి దగ్గర కాలువక కతువా. అలుగు మూడు ఫీట్లు ఎత్తుపెంచాలి..రైతులను ఆదుకోవాలి.




సికె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు డిసెంబర్ 25. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని జంగారెడ్డిపల్లి దగ్గర కాలువ కత్వను మూడు ఫీట్ల ఎత్తు పెంచి వరద నీరును అరికట్టాలని నాట్లు వేసే ముందు నీళ్లు ఎక్కువ రావటం వలన నాట్లు వేయలేని పరిస్థితి అవుతుంది.

చేను కోసేముందు నీళ్లు ఎక్కువ రావటం వలన చేను కోయలేని పరిస్థితి ఏర్పడి ప్రతిసారి 50 ఎకరాల వరకు వదిలిపెట్టడం జరుగుతుంది ఈ పరిస్థితి గత పది సంవత్సరాల నుండి ఈ విధంగా జరుగుతుంది ఏఈ కి డిఈ కి ఈ సమస్యను ఎంత వివరించినా పత్రిక ప్రకటనలు ఇచ్చిన వినతి పత్రాలు ఇచ్చిన ఏమీ మరమ్మతులు జరగలేదు దయచేసి ఇక్కడి రైతులు చాలా నష్టపోతున్నారు. రైతుల సమస్యను జిల్లా మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి వెంటనే పరిశీలించి మరమ్మతులు చేపట్టి 200 మంది రైతుల ఆవేదనను వారి సమస్యలను పరిష్కరించాలని రైతులు పిశాటి వీరారెడ్డి పిశాటి రామ్ రెడ్డి పిశాటి సత్తిరెడ్డి కౌకుంట్ల బాల్రెడ్డి పిశాటి చంద్రారెడ్డి బూడిద రాజ్ కుమార్ సోలిపురం లక్ష్మీ నరసింహ రెడ్డి సోలిపురం ఎల్లారెడ్డి సోలిపురం మల్లారెడ్డి ఏలే వెంకన్న లోడే ఆనందు సోలిపురం నర్సిరెడ్డి ఏదుల మల్లారెడ్డి సోలిపురం గోపాల్ రెడ్డి సోలిపురం నవీన్ రెడ్డి ఏదుల శ్రీరామ్ రెడ్డి సోలిపురం సత్తిరెడ్డి సోలిపురం నర్సిరెడ్డి ఒంటి పెంటి అచ్చిరెడ్డి బొలుగుల గోపాల్ మేడి స్వామి పిశాటి చిన్న రామిరెడ్డి పిశాటి ఆదిరెడ్డి జక్కుల ముత్యాలు మర్ల బిక్షం పిసర్ల నరసింహారెడ్డి పిసర్ల చంద్రారెడ్డి వారి ఆవేదన పై అధికారులకు ప్రజా ప్రతినిధులకు మీడియా ద్వారా తెలియజేస్తు మాట్లాడినారు.

ఈ కార్యక్రమంలో లింగరాజు పల్లి పల్లెర్ల గ్రామ రైతులు పాల్గొన్నారు

## శ్రీరామ అక్షింతల స్వాగత శోభాయాత్రను ప్రారంభించిన బీర్ల ఐలయ్య.



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్ల ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 25 :యాదాద్రి పట్టణ కేంద్రంలో అయోధ్య శ్రీరామ అక్షింతల స్వాగత శోభాయాత్ర ను ప్రభుత్వ విప్ ఆలేరు నియోజకవర్గ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ఈ సంధర్భంగా కొబ్బరికాయ కొట్టి జెండా ఉపి ఈ శోభాయత్ర ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు,హిందూ బంధువులు పాల్గొన్నారు..

## పలు చర్చిల్లో ప్రత్యేక ప్రార్థనలు చేసిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 25:యాదాద్రి భువనగిరి జిల్లా,ఆలేరు,యాదగిరిగుట్ట, పట్టణంల్లో పలు చర్చిల్లో క్రిస్మస్ పండుగ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య ప్రత్యేక ప్రార్ధనలు చేపట్టారు..అనంతరం కేక్ కట్ చేసి క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు.ఏసుప్రభువు ఆశీస్సులు ప్రజలపై ఉండాలని బీర్ల ఐలయ్య కోరుకున్నారుఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ శ్రేణులు,క్రిస్టియన్ సోదర సోదరీమణులు పాల్గొన్నారు.

## దాతృత్వం చాటుకున్న ఏనుగు రవీందర్ రెడ్డి

### అనారోగ్యంతో బాధపడుతున్న ఫీల్డ్ అసిస్టెంట్ ఊదరి సంజీవ కు 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేత



సికె న్యూస్ చౌటుప్పల్ మండల ప్రతినిధి ( శ్రీనివాస్) డిసెంబర్ 25:చౌటుప్పల్ మండలం ధర్మాజీగూడెం గ్రామానికి చెందిన ఫీల్డ్ అసిస్టెంట్ ఊదరి సంజీవ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతున్నాడు. ఇట్టి విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల కోశాధికారి ఏనుగు రవీందర్ రెడ్డి మానవతా దృక్పథంతో 5000వేల రూపాయల ఆర్థిక సాయం అందజేశారు. ఈ సందర్భంగా ఏనుగు రవీందర్ రెడ్డి మాట్లాడుతూ ధర్మోజి గూడెం గ్రామంలో ఎవరికి ఏ ఆపద వచ్చినా అండగా ఉంటానని, ధర్మోజిగూడెం గ్రామ అభివృద్ధి తన లక్ష్యమని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి, మాజీ ఉపసర్పంచ్ బత్తుల శ్రీహరి, ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు ఊదరి శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షులు డాకోజి సతీష్, ఐతరాజు శ్రీకాంత్, జంగం సందీప్ ఊదరి రాజ్ కుమార్, ఊదరి కిషోర్ తదితరులు పాల్గొన్నారు

## ఖేలో ఇండయా అండర్ 14,అండర్ 18 రాష్ట్ర స్థాయి రగ్బీ పోటీలలో మెదక్ జిల్లాకు వెండి,కాంస్య పథకాలు






సికె న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ 25:ఈనెల.23,24 వ తేదీలలో సికింద్రాబాద్ లోని ఆర్.ఆర్,సి గ్రౌండ్ సౌత్ సెంట్రల్ రైల్వే స్పోర్ట్స్ కాంప్లెక్స్ లో జరిగిన రాష్ట్రస్థాయి ఖేలో ఇండియా అండర్ 14, అండర్ 18 రగ్బీ పోటీలలో మెదక్ జిల్లా మూడో స్థానం సాధించి 30,000, 20,000 నగదు బహుమతి కైవసం చేసుకుందని కోచ్ కర్ణం గణేష్ రవికుమార్ తెలిపారు.అండర్ 14 బాలికల విభాగం నల్గొండతో జరిగిన ఫైనల్ పోటీలో హెూరాహెూరీ పోరాడి వెండి పథకం కైవసం చేసుకొని 30,000 చెక్ అందుకున్నారు,అండర్ 18 జూనియర్ బాలికల విభాగం లో హైదరాబాద్ తో జరిగిన మ్యాచ్ లో హెూరాహెూరీ పోరాడి 1-0 గోల్స్ తేడాతో గెలిచి కాంస్య పతకం కైవసం చేసుకొని 20,000 చెక్కు ముఖ్య అతిథిగా వచ్చిన తెలంగాణ రగ్బీ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి దోసపాటి రాము చేతుల మీదుగా తీసుకున్నారని కోచ్ తెలిపారు. ఈ పోటీలలో పాల్గొన్న అండర్ 14 క్రీడాకారినిలు గాయత్రి,లాస్య,దివ్య,కావ్య,రాణికుమారి,అక్షయ,వైష్ణవి,మాధురి,అక్షిత,అనురాధ,ప్రియాంక,నందిని.అండర్ 18 జూనియర్ విభాగంలో పాల్గొన్న మెదక్ జిల్లా క్రీడాకారినిలు శిరీష ,జ్యోతి, సుజాత, అనిత, పూజ,అంజలి, నిఖిత,కళ్యాణి, శైలజ, పింకీబాయ్, నికిత, సింధుజ ఉన్నారని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో నేషనల్ రగ్బీ రెఫరీలు కర్ణం మల్లీశ్వర్జ్,రితేష్,మహేష్ ,జిల్లా పి.ఈ.టి ల సంఘం అధ్యక్షుడు నాగరాజు,పిడి లు శారద, మంజుల,నర్సింలు,సంతోష్ పాల్గొన్నారు.మెదక్ జిల్లా బాలికలు కాంస్య పతకం సాధించడం పట్ల మెదక్ ట్రైబల్ డిగ్రీ కాలేజ్ ప్రిన్సిపల్ వాసంతి పిళ్ళై,చేగుంట మాడల్ కాలేజ్ ప్రిన్సిపల్ భూపాల్ రెడ్డి,పి.డి వెంకటేష్,టేక్మాల్ మాడల్ కాలేజ్ ప్రిన్సిపల్ కరుణాకర్ రెడ్డి,రెడ్డిపల్లి%గ్రా%ూ% ప్రాధానోపాధ్యాయురాలు గంగుభాయ్ హర్షం వ్యక్తం చేశారు.

## టి ఆర్ 9 టీవీ సీ ఈ ఓ చేతుల మీదుగా బైరి విశ్వనాథంకు ఉత్తమ అవార్డు అందజేత....




సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 25 :టి ఆర్ 9 టీవీ ఉత్తమ రిపోర్టర్ గా యాదాద్రి భువనగిరి జిల్లా, ఆలేరు కరస్పాండెంట్ బైరి విశ్వనాథంగౌడ్ ను ఘనంగా టి ఆర్ 9 టీవీ యాజమాన్యం సీ ఈ ఓ తూర్పు రమేష్ చేతులమీదుగా ఉత్తమ రిపోర్టర్ అవార్డు అందజేసి , ఘనంగా సన్మానం చేయడం జరిగింది.ఆదివారం ఈ సందర్భంగా రిపోర్టర్ బైరి విశ్వనాథం మాట్లాడుతూ..టి ఆర్ 9 టీవీ సీ ఈ ఓ తూర్పు రమేష్ ఆదేశానుసారం తూచా తప్పకుండా పాటిస్తూ విధులు నిర్వహించినందుకు యాజమాన్యం తన సేవలను గుర్తించి ఉత్తమ రిపోర్టర్ గా అవార్డు అందించడం హర్షణీయమని అన్నారు.ఆలేరు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య గెలుపు కోసం, యాజమాన్యం , రిపోర్టర్ గా నేను కృషి చేయడం జరిగిందని ఆయన అన్నారు.నాపై నమ్మకంతో ఉత్తమ అవార్డు అందజేసిన టి ఆర్ 9 టీవీ సీ ఈ ఓ తూర్పు రమేష్ కు, టి ఆర్ నైన్ యాజమాన్యానికి హృదయపూర్వక శుభాభినందనలు తెలిపారు. గత ఏడు సంవత్సరాలుగా టి ఆర్ 9 టీవీలో పని చేయడం జరిగిందని ఆయన అన్నారు.మంచితనానికి మారుపేరుగా నిలిచిన తనను గుర్తించి యాజమాన్యం ఉత్తమ అవార్డు ఇవ్వడం అభినందనీయమని అన్నారు.ఈ కార్యక్రమంలో శివ,నిరజ, నరసింహ చారి, శంకర్, తదితరులు పాల్గొన్నారు.

## క్రిస్మస్ వేడుకల్లో పాల్గొన్న ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య...



పార్టీ కండువా కప్పి ఆహ్వానించిన ఆలేరు ఎమ్మెల్యే ...



సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 25 :ఆలేరు మున్సిపల్ పరిధి ఎస్సీ కాలనీ ల లో సోమవారం రోజున ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య క్రిస్మస్ వేడుకల్లో పాల్గొని కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా కాలనీవాసులు భారీగా పాల్గొనడం జరిగింది.అనంతరం ఆలేరు ఎమ్మెల్యే సమక్షంలో సుక్క కృష్ణ పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో సాగర్ రెడ్డి,ఎండీ ఏజాస్, జనగాం ఉపేందర్ రెడ్డి,శమంత రెడ్డి,సుక్క రామయ్య,మాతయ్య, సుధాకర్,పరుషరాములు, సంఘీ రాజు,కొనపురం కర్ణాకర్,ఇంజ సురేష్,శ్రీకాంత్, కొనపూరం నర్సింగరావు,, ప్రదీప్,గుండె రాజు, ఉదయ్,కిరణ్,సందీప్

## దుబ్బాక నియోజకవర్గం క్రిస్టియన్ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు. సర్పంచ్



సికె న్యూస్ చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ 25:తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా జరిగే క్రిస్మస్ పండుగను క్రైస్తవులు అందరూ ఘనంగా జరుపుకోవాలని బిఆర్ఎస్ మెదక్ జిల్లా నాయకులు బుడ్డ భాగ్యరాజ్ మరియు బుడ్డ స్వర్ణలత భాగ్యరాజ్ గ్రామసర్పంచ్ ఆకాంక్షించారు. దుబ్బాక నియోజక వర్గం చేగుంట మండలం అన్ని గ్రామాల లోని క్రైస్తవ సోదరులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ స్వర్ణలతభాగ్యరాజ్ మాట్లాడుతూ ఏసుక్రీస్తు కృపతో క్రిస్మస్ పండుగ నుంచి 2024లో ప్రజలందరూ ఆనందంగా, సుఖసంతోషాలతో జీవించాలని ప్రార్థించారు. మంచి మనసుతో పాలకులు, అధికారులు ప్రజలకు సేవలు అందించాలి అని, మంచి సమాజం కోసం, ప్రజల సంక్షేమం కోసం పాటుపడాలన్నారు.

## ఏసుక్రీస్తు జీవితం మనందరికీ ఆదర్శనీయం

- హైజాక్ అబ్రహంబీ కొడారి వెంకటేష్






సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా (ప్రతినిధి ) సంపత్ డిసెంబర్ 25:ప్రేమ, కరుణ, క్షమా గుణాలను తన జీవిత సందేశంగా మానవాళికి సేవలు అందించిన ఏసుక్రీస్తు జీవితం ఆదర్శనీయమని ఫాదర్ హైజాక్ అబ్రహం, సామాజిక ఉద్యమ నాయకులు కొడారి వెంకటేష్ లు అన్నారు. సోమవారం వంగపల్లి గాస్పల్ చర్చి లో ఏసుక్రీస్తు జయంతి ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసి అభిమానులను పంచిపెట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఏసుక్రీస్తు జన్మించిన పర్వదినాన్ని క్రిస్మస్ గా మనమందరం జరుపుకోవడం చాలా ఆనందంగా ఉందన్నారు. ఏసు క్రీస్తు భోదించిన శాంతి, సహనం, ఔదార్యం సర్వదా ఆచరణీయమని, ప్రతి మనిషికి ఎంతో కొంత పరోపకార గుణం ఉండాలని క్రైస్తవం బోధిస్తుందని వారు తెలిపారు ఈ క్రిస్మస్ పర్వదినాన దేశం లోని ప్రజలందరూ శాంతి, సౌభాగ్యాలతో, ఆరోగ్యంగా ఉండాలని వారు కోరుతూ ప్రార్ధనలు చేసారు. భారత పౌరులందరికీ ఏసు క్రీస్తు జయంతి మరియు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ సందర్భంగా ప్రార్ధనలు, బైబిల్ పఠనం, ఏసు క్రీస్తు భోదించిన కీర్తనలు పాడారు. ఈ కార్యక్రమంలో క్రిస్టియన్ గాస్ఫల్ చర్చి బాధ్యులు ఇంజ పద్మ స్టీఫెన్ ,ఇంజ సోని, ఫాదర్ వద్దిగళ్ళ దాసు, ఏసు క్రీస్తు అభిమానులు ఫౌల్, ప్రేమ్, విజయ,సునంద,డానియల్, సాల్మన్, డి. నర్సింహ, జే. అయిలయ్య, ఎం.ఉపేందర్, ఏసు క్రీస్తు అభిమానులు పాల్గొన్నారు.

# మంత్రి పొంగులేటికి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ.

ఐ ఎఫ్ టు యు అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వినతి పత్రం అందజేశారు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,**తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ ,సమాచార ,ప్రసార శాఖ గృహ నిర్మాణ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాసరావుకి సింగరేణిలో కాంట్రాక్ట్ కార్మికులకు హై పవర్ కమిటీ వేతనాలు అమలుకై ఐ ఎఫ్ టు యు అనుబంధ సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు వినతి పత్రం అందజేశారు.

ఈ సందర్భంగ ఐ యఫ్ టి యు మణుగూరు ఏరియా కాంట్రాక్ట్ కార్మికుల అధ్యక్షులు ఏ. మంగీలాల్ మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కి తెలంగాణ రాష్ట్ర మంత్రిగా పదవీ బాధ్యతలు చేపట్టిన సందర్భంగా శు భాకాంక్షలు తెలియజేస్తూ తెలంగాణ వ్యాప్తంగా ఉన్న 30 వేల మంది కాంట్రాక్టు కార్మికుల స్థితిగతులను వివరించారు. దక్షిణాది పరిశ్రమల ఆయువుపట్టు తెలంగాణకు వెన్నెముక సింగరేణి సంస్థ ఎర్రని రక్తాన్ని తెల్లని చెమటగా మార్చి నల్లని బొగ్గును వెలికి తీసి జగతికి తెల్లని వెలుగు నిస్తున్న 38 వేల మంది పర్మినెంట్ కార్మికులతో పాటు వివిధ గనులు డిపార్ట్మెంట్ల లో మరియు ఓబి వర్కర్లుగా సుమారు 30 వేలమందికి పైగా పొరుగు సేవలు మరియు కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్నాము, గొర్రె తోక బెత్తెడన్నట్లుగా చాలి చాలని వేతనాలతో మేము మా కుటుంబాలను పోషించు కుంటున్నాము నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశా నంటుతున్న సమయం, పిల్లల చదువులు, ఇంటి కిరాయి, వైద్యం ఇలా మాకు వచ్చే జీతాని కన్నా తప్పనిసరిగా అయ్యే ఖర్చులు ఎక్కువ ఈ విషయం మీకు తెలియనిది కాదు, సంక్షేమం విషయంలో సింగరేణి సంస్థ మాకు మొండిచేయి చూపిస్తున్న పరిస్థితి, (సింగరేణి క్యాంటీన్ల లో ఇప్పటికీ మాకు టీ టిఫిన్ల కై బడ్జెట్ కేటాయింపు లేదు) సొంత ఇల్లు కూడా లేని వాళ్లమే ఎక్కువ శాతం, గతంలో కూడా మా సమస్యలు పరిష్కరించాలని మాకు న్యాయం చేయాలని కూడా సింగరేణి వ్యాప్తంగా కాంట్రాక్ట్ కార్మికులు టిఆర్ఎస్ ప్రభుత్వానికి ప్రజా ప్రతినిధుల మరియు అధికారుల ద్వారా వినతి పత్రాలు అందజేయడం తో పాటు సమ్మెలు ధర్నాలు తో సహా మేము చేయని పోరాటం లేదు, తెలంగాణ సాధనలో కూడా మాపాత్ర మరువ లేనిది తెలంగాణ వస్తే మాకు కచ్చితంగా న్యాయం జరుగుతుందని కూడా నమ్మాము కానీ మాకు ఎలాంటి లబ్ధి చేకూరక పోవడం తో ఓటుతో మా వ్యతిరేకత తెలియజేశాం, ప్రజా కాంగ్రెస్ ప్రభుత్వం ఆధ్వర్యంలో మాకు న్యాయం చేయాలని కోరారు.

1),హై పవర్ కమిటీ వేతనాలు , తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ జీవో అని ఏదో ఒకటి మాకు వేతన పెంపుకు చర్యలు చేపట్టాలి.

2)అర్హులైన సింగరేణి కాంటాక్ట్ కార్మికులందరికీ సొంత ఇంటి పథకానికి భూమితో పాటు నిధులు మంజూరు చేయాలి.

3)విద్య, వైద్యం, సోషల్ సెక్యూరిటీ కై భీమా పథకాలు అమలు చేయాలి.

4) సింగరేణి లాభాలలో వాటా ప్రకటించి అమలు చేయాలి.

5) సింగరేణి లో ఖాళీగా ఉన్న క్వార్టర్ లను కాంట్రాక్ట్ కార్మికులకు కేటాయించాలి.

6)విధి నిర్వహణలో కాంటాక్ట్ కార్మికులు గాయాలు పాలైతే వారు కోలుకునే వరకు వేతనం చెల్లించాలి

7) బెల్ట్ క్లీనింగ్ కాంటాక్ట్ కార్మికులను, భారీ యంత్రాల ట్రాక్ క్లీనింగ్ కాంట్రాక్ట్ కార్మికులను సెమీ స్కిల్డ్ వర్కర్లుగా గుర్తించాలి

8) ఓబి వర్కర్లకు సెంట్రల్ జిఓ ప్రకారం వేతనాలు చెల్లించాలి.

9) సింగరేణి కాంటాక్ట్ కార్మికులను క్రమ బద్ధీకరించాలి

10) స్థానిక ఓబి మరియు సివిల్ కాంట్రాక్ట్ పనులలో 80% స్థానికులకే ఉపాధి కల్పించాలి అని కోరిన యూనియన్ నాయకులు ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో పాల్గొన్న కాంట్రాక్ట్ కార్మికులు కే గురుమూర్తి యు శివరామకృష్ణ, కే నాగేశ్వరరావు జి నాగేశ్వర రావు ఎం రవి, పి ప్రసాద్, ముత్తమ్మ, సీత తదితరులు పాల్గొన్నారు.

## కుల వ్యవస్థను కూకటి వేళ్లతో పెకలించాలి.

- అప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుంది.
- మనుషులను మనుషులుగా చూడనిది మను ధర్మ శాస్త్రం.
- కెవిపిఎస్ జిల్లా గౌరవ అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు.
- మను ధర్మ శాస్త్ర ప్రతులను తగలబెట్టిన కెవిపిఎస్ పట్టణ కమిటీ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,** కుల వ్యవస్థను కూకటి వేళ్ళతో పెకిలించాలని అప్పుడే సమాజం అభ్యుదయం వైపు నడుస్తుందని, అభివృద్ధి చెందుతుందని కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం జిల్లా అధ్యక్షులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు మచ్చా వెంకటేశ్వర్లు అన్నారు. కులాన్ని, మతాన్ని పెంచి పోషిస్తున్న మనుధర్మ శాస్త్రాన్ని తగలబెట్టిన అంబేద్కర్ మార్గంలోనే నేడు కుల వృక్ష వ్యతిరేక పోరాట సంఘం భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మనుధర్మ శాస్త్రం ప్రతులను తగలబెట్టడం జరిగింది . ఈ సందర్భంగా మచ్చా వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మనుషులను మనుషులుగా చూడని మనుధర్మ శాస్త్రం ను డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 1927 డిసెంబర్ 25న తగుల బెట్టారని అన్నారు. మెజారిటీ ప్రజలకు మానవ హక్కులను మృగ్యం చేసేది మనుస్మృతి అన్నారు. కులం యొక్క పునాది మతంలోనే ఉందని ఆ మతానికి ఆధారం మనుధర్మ శాస్త్రం అని అన్నారు. దేశాన్ని పాలిస్తున్న బిజెపి ప్రభుత్వం రాజ్యాంగం స్థానంలో మనుధర్మ శాస్త్రాన్ని తీసుకురావాలని ప్రయత్నిస్తుందని విమర్శించారు. మనుధర్మ శాస్త్ర భావాలను ప్రజలు తిరస్కరించాలని వ్యతిరేకించాలని ఆయన అన్నారు. కులాన్ని మతాన్ని నివారించకుండా అందులోని చెడు భావాలను వ్యతిరేకించకుండా సమాజం అభివృద్ధి చెందదని అన్నారు. మనుషులను మనుషులుగా చూసే ఉన్నతమైన సమాజం కావాలని అందుకు ప్రజలందరూ ఐక్యంగా ముందుకు నడవాలని విజ్ఞప్తి చేశారు. మానవ హక్కుల కోసం జీవితాంతం పోరాడిన బాబాసాహెబ్ అంబేద్కర్ తన ఉద్యమ తొలినాళ్లలోనే మను స్మృతిని బహిరంగంగా తగలబెట్టారని, ఆయన ఇచ్చిన పిలుపులో భాగంగానే నేడు మను స్మృతి ప్రతులను తగలబెట్టడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా అధ్యక్షులు కోరాడ శ్రీనివాస్, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గడ్డం స్వామి, కెవిపిఎస్ పట్టణ నాయకులు కృష్ణార్జునరావు, కొరస రవి తదితరులు పాల్గొన్నారు..

## క్రిస్మస్ సందర్భంగా క్రిస్టియన్ గాస్పల్ చర్చ్ కి భువనగిరి ఎమ్మెల్యే రాఖ



**సీ కే న్యూస్ భువనగిరి ప్రతినిధి (శ్రీలత)డిసెంబర్ 25:**క్రిస్మస్ ఏసుక్రీస్తు జననానికి గుర్తుగా ప్రపంచవ్యాప్తంగా వందల కోట్ల మంది ప్రజలు జరుపుకునే మతపరమైన సాంస్కృతిక పండగ. ఈ పండుగను పురస్కరించుకొని వారికి శుభాకాంక్షలు తెలపడానికి నేను వచ్చి ఉన్నాను కానీ ఇక్కడికి వచ్చిన తర్వాత సంఘం అందరు కలిసి నాకు పెద్దలతో సన్మానం చేయించడం నాకు చాలా సంతోషకరంగా ఉందని వారి ఆశీస్సులు మరియు ఏసుక్రీస్తు ప్రభువు యొక్క దీవెనలు ఎల్లప్పుడూ ఉంటాయని మరియు క్రైస్తవులకు ముఖ్యంగా మూడు పండుగలు మాత్రమే ఉంటాయి వాటిల్లో ముఖ్యమైన పండగ క్రిస్మస్.జీసస్ జన్మదిన%శీ% ప్రపంచవ్యాప్తంగా జరుపుకోవడం నాకు చాలా సంతోషకరంగా ఉందని ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి చెప్పడం జరిగింది. అందరికీ మంచి జరగాలి ఒక మంచి ప్రభుత్వం సర్క్యులర్ ప్రభుత్వం మనకు వచ్చిందని మంచి పనులు జరుగుతాయని అందరం ఆ జీసస్ అడుగుజాడల్లో నడుద్దామని అందరికీ మేలు జరుగుతుందని ఈ కార్యక్రమం సందర్భంగా ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి క్రిస్టియన్ గాస్పల్ చర్చి ని ఉద్దేశించి మాట్లాడడం జరిగింది. వీరితోపాటు కాంగ్రెస్ సీనియర్ నాయకులు మహిళా నాయకులు అందరూ వచ్చి శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. మరియు సంఘ కాపరి బిషప్ భక్తవత్సలం, అసోసియేట్ పాస్టర్ బాలస్వామి, ప్రెసిడెంట్ పి విక్రం వినోద్ కుమార్, సెక్రటరీ ఈ రాబ్సన్, కో శాఖ అధికారి బట్టు ప్రేమ్ కుమార్, సంఘ సభ్యులు పాల్గొన్నారు.

## ఐ వి ఎఫ్ నేషనల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ ఉప్పల శ్రీనివాస్ గుప్తా కు ఘనంగా సన్మానం...



**సి కే న్యూస్ యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి (సంపత్) డిసెంబర్ 25 :**
ఐ వి ఎఫ్ నేషనల్ కమిటీ వర్కింగ్ ప్రెసిడెంట్ గా నియామకమైన తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు ఉప్పల శ్రీనివాస్ గుప్తా కి యాదాద్రి భువనగిరి జిల్లా ఐవిఎఫ్ కమిటీ తరఫున శాలువాతో ఘనంగా సన్మానించడం జరిగింది.శ్రీనన్న ఉప్పల ఫౌండేషన్ మరియు ఐవీఎఫ్ తరఫున ఇంకా ఎన్నో సేవా కార్యక్రమాలు చేయాలని మరియు ఉప్పల శ్రీనివాస్ గుప్తా యాదాద్రి లక్ష్మి నరసింహ స్వామి కృపా కటాక్షరతో నిండు నూరేళ్లు ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకోవడం జరిగింది..ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు సారాబు సంతోష్ కుమార్, ధార్మిక పరిషత్ చైర్మన్ వంగపల్లి అంజయ్య స్వామి, రాష్ట్ర నాయకులు లంకలపల్లి శ్రీనివాస్ గుప్తా,జిల్లా నాయకులు మూల రమేష్ గుప్తా గపాల్గొన్నారు.

## సీయోను ప్రార్థన మందిరంలో ఘనంగా క్రిస్మస్ వేడుకలు.




- ఏసుక్రీస్తు దీవెనలు అందరికీ ఉండాలి.
- యేసయ్యను నమ్మినవారికి అందరికీ అంతా మంచే జరుగుతుంది.
- ప్రపంచంలోనే అందరూ యేసు బిడ్డలే.
- ఫాదర్ నవీన్ లాజరస్.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 25,**భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో మేడివాయి ఏసుక్రీస్తు సీయోను మినిస్ట్రీస్ ప్రార్థన మందిరంలో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. సీయోను ప్రార్థన మందిరం చర్చి ఫాదర్ నవీన్ లాజరస్ మరియు సిస్టర్ హెప్సిబా లాజరస్ ఆధ్వర్యంలో ఈ క్రిస్మస్ వేడుకలను ఘనంగా నిర్వహించారు. క్రిస్మస్ సందర్భంగా ప్రార్థన మందిరంలో సోమవారం ఉదయం నుంచి ప్రత్యేక ప్రార్థన కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం చిన్నారులు వేషధారల తో ఏసు క్రీస్తు చరిత్రను అక్కడికి వచ్చిన అందరికీ తెలిసే విధంగా ప్రత్యేకంగా ఆటపాటలతో తెలియజేశారు. ఫాదర్ నవీన్ లాజరస్ ఆ మందిరానికి వచ్చిన ప్రతి ఒక్కరికి తమ దీవెనలు అందించి ప్రార్థన చేశారు.

## క్రిస్మస్ వేడుకల్లో దయాకర్ రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం రూరల్ :** క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని ఆయా చర్చి లలో జరిగిన వేడుకల్లో తెలంగాణ రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి పాల్గొన్నారు. ఇందులో భాగంగా పల్లెగూడెం లోని చర్చిలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. చర్చి ఫాదర్ ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి ని ప్రత్యేకంగా ఆశీర్వదించారు.

## కాఫెడ్ స్వచ్ఛంద సంస్థ వారి ఆధ్వర్యంలో వృద్ధులకు దుప్పట్లు పంపిణి



**సీకే న్యూస్ ములుగు జిల్లా వెంకటాపురం మండల ప్రతినిధి ప్రశాంత్.డిసెంబర్ 25.**ములుగు జిల్లా వెంకటాపురం మండలం లోని బర్లగూడెం పంచాయతీ.మైతాపురంగ్రామంలో కాఫెడు స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో 40 మంది వృద్ధులకు దుప్పట్లు అందజేయటం జరిగింది. ఈ కార్యక్రమకానికి కాఫెడ్ సంస్థ డైరెక్టర్ లూర్ధు రాజు కోఆర్డినేటర్ హనుమంత్, చేతుల మీదుగా అందజేయడం జరిగింది గ్రామంలోని వృద్ధులు చలికాలంలో చాలా ఇబ్బందులు పడుతున్నారు వాళ్ళకు సాయం చేయాలని ఆదుకోవాలని కాఫెడ్ సంస్థ ఆధ్వర్యంలో దుప్పట్లు పంపిణీ చేశారు.కార్యక్రమంలోమండల కాఫెడ్ సంస్థ యానిమేటర్స్. గ్రామస్తులు పాల్గొన్నారు.

## కార్మికుల న్యాయమైన డిమాండ్లకు సీఎం తో నేను సంతకం పెట్టిస్తా - మంత్రి పొంగులేటి.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,**గత ప్రభుత్వం అవకతవ కలతో సింగరేణి కార్మికులను పట్టించుకోలేదని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ ధ్వజ మెత్తారు. గత ప్రభుత్వ మాటలతో మీలాగే నేను కూడా నమ్మి మోసపోయానని ఆవేదన వ్యక్తం చేశారు. సింగరేణి ఎన్నికల ప్రచార కార్యక్రమంలో సోమవారం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఇల్లందులో మంత్రి పొంగులేటి మాట్లాడారు.

గతంలోనే జరగాల్సిన సింగరేణి ఎన్నికలను అప్పటి ప్రభుత్వం ఓటమి భయంతో ఎన్నికలు జర పలేదని విమర్శించారు. గత ఐదేళ్లలో సింగరేణి గనులు కనుమరుగై కార్మికుల సంఖ్య తగ్గుతూ వచ్చిందని, తమ మేని ఫెస్టోలో పెట్టిన రెండు లక్షల ఉద్యోగాల కల్పనలో సింగరేణి ఉద్యోగాలు కూడా భర్తీ చేస్తామని చెప్పారు.

ఇల్లందులో జేకేఓసీ విస్తరణలో ఇక్కడ కార్మికులు బదిలీ కాకుండా.. ఇంకొక మైనింగ్ ఫిట్ 3తో కార్మికులు ఇక్కడే విధుల్లో ఉండేలా చూస్తామన్నారు.దకార్మికులకు వైద్యం కోసం మేనిఫెస్టోలో పెట్టిన సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ ఏర్పాటు చేస్తామన్నారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లు ఈ ప్రభుత్వ హయాంలో పరిష్కరి స్తామని హామీ ఇచ్చారు. కారుణ్య నియామకాలు కోసం కార్మికులు లక్షలు ఇచ్చే పరిస్థితి ఉండేదని, ఇక నుంచి ఒక్క రూపాయి ఖర్చు పెట్టకుండా కారుణ్య నియామకాలు చేస్తామని వెల్లడించారు. సింగరేణి కార్మికుల సమ %శ్రీ%స్యల పరిష్కారానికి సీఎం పక్కన కూర్చోనైనా సంతకం పెట్టిస్తానని హామీ ఇచ్చారు. సింగరేణి ఎన్నికల్లోను ఐఎన్టీ యూసీని గెలి పించాలని పిలుపు నిచ్చారు.

## నేడు ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో మంత్రి పొంగులేటి పర్యటన

**సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహనిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఖమ్మం, వరంగల్ జిల్లాల్లో నేడు పర్యటించనున్నారు. ఈ మేరకు పర్యటన వివరాలను మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. పర్యటనలో భాగంగా ఉదయం 10గంటలకు ఉమ్మడి ఖమ్మంజిల్లా ఇన్ చార్జ్ మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డితో పాటు వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ఖమ్మం జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన పై సమీక్ష, విలేకరుల సమావేశంలో పాల్గొంటారు. అనంతరం సాయంత్రం 4గంటలకు వరంగల్ జిల్లా ఇన్ చార్జ్ మంత్రిగా మంత్రులు కొండా సురేఖ, సీతక్కలతో కలిసి వరంగల్ జిల్లా హన్మకొండలోని కలెక్టర్ కార్యాలయంలో ప్రజాపాలన పై సమీక్ష, విలేకరుల సమావేశంలో పాల్గొంటారు.



## పసుమర్తి చందరావు ఆర్థిక సహాయంతో దివ్యాంగులకు 50% రాయితీ బస్సు పాసుల పంపిణీ


**సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్**




**సికె న్యూస్ ప్రతినిధి కల్లూరు :**కల్లూరు కొత్త బస్టాండ్ ఆవరణలో కల్లూరు మాజీ సర్పంచ్ స్వర్గీయ పసుమర్తి పద్మావతి జయంతి సందర్భంగా వారి జ్ఞాపకార్థం సత్తుపల్లి ఆర్టీసీ వారి ఆధ్వర్యంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు పసుమర్తి చందరావు ఆర్థిక సహాయంతో దివ్యాంగులకు 50% రాయితీ బస్సు పాసులను సత్తుపల్లి ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ చేతుల మీదుగా పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పసుమర్తి చందరావు మాట్లాడుతూ దివ్యాంగులు చాలామంది గత ప్రభుత్వంలో సదరన్ క్యాంపులు పెట్టకపోవడం వలన పెన్షన్ రాక ఇబ్బంది పడుతున్నారు అట్టి విషయాన్ని ఎమ్మెల్యే అయినా మీరు దృష్టిలో పెట్టుకొని సదరన్ క్యాంపులు ఏర్పాటు చేయవలసిందిగా కోరారు. ఎమ్మెల్యే రాగమయి దయానంద్ మాట్లాడుతూ దివ్యాంగుల పట్ల ఉదారతతో బస్సు పాసులను అందించుటకు ముందుకు వచ్చిన పసుమర్తి చందరావుని అభినందించిన ఎమ్మెల్యే శ్రీమతి డాక్టర్ మట్టా.రాగమయి దయానంద్.సదరన్ క్యాంప్ విషయమై అసెంబ్లీలో మాట్లాడి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో చర్చించి సదరన్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని హామీ ఇస్తూ మీకు ఏ ఇబ్బంది ఉన్నా ఎప్పుడు అందుబాటులో ఉంటూ అండగా ఉంటామని హామీ ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో కల్లూరు మండల కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు దివ్యాంగులు తదితరులు పాల్గొనడం జరిగింది..

## షాద్ నగర్ నుండి యాదగిరిగుట్ట వరకు కాలినడకన వెళ్లి స్వామివారిని దర్శించుకున్న కాంగ్రెస్ నాయకులు

- నరసింహస్వామినీ ప్రజలను చల్లంగా చూడు అన్ని వేడుకున్న నాయకులు
- యాదగిరిగుట్టలో ఎమ్మెల్యే "వీర్లపల్లి శంకర్" అభిమానుల దర్శనం



**శేఖర్ గౌడ్ రంగారెడ్డి జిల్లా షాద్ నగర్ నియోజకవర్గం డిసెంబర్ 25 :(సి కే న్యూస్ )**షాద్ నగర్ ఎమ్మెల్యేగా వీర్లపల్లి శంకర్ గెలుపును పురస్కరించుకొని ఆయన వీరాభిమానులు నియోజకవర్గ కేంద్రం నుండి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి యాదగిరిగుట్టకు కాలినడకన గత నాలుగు రోజుల క్రితం బయలుదేరారు. సోమవారం యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రానికి చేరుకుని స్వామిని దర్శించుకున్నారు. స్థానిక ఎమ్మెల్యే సహకారంతో యాదగిరిగుట్ట పుణ్యక్షేత్రంలో ప్రత్యేక ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపిటిసి తుపాకుల శేఖర్, ఫరూక్ నగర్ మండలం వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారం దర్శన్, రాయికల్ శ్రీనివాస్, కమ్మదనం నవీన్, అంజి యాదవ్, లింగారెడ్డి గూడ అశోక్, రాజు, జ్ఞానేశ్వర్, కొత్తూరు నరసింహ, చెగూరు శివ, మంకాల శ్రీశైలం, రాయికల్ సతీష్, నరేష్, శ్రీహరి, శ్రీహరి, రామప్ప, రాములు, నవాబ్ పేట అజయ్, కల్వకోలు రమేష్, రాయికల్ చంటి తదితరులు కాలి నడకన వచ్చి శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవస్థానంలో ప్రత్యేక పూజలు చేయించడం విశేషం. ఈ సందర్భంగా స్వామివారిని వేడుకుంటూ ఎమ్మెల్యే వీర్లపల్లి శంకర్ ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ప్రత్యేక అర్చనలు చేసినట్లు చెప్పారు. ఎంతో కష్టపడి పైకి వచ్చిన ఎమ్మెల్యే శంకర్ తో పాటు నియోజకవర్గ ప్రజలకు ఆ స్వామి ఆశీస్సులు ఎల్లవేళలా ఉంటాయని ఆ స్వామి కరుణాకటాక్షాలు చల్లంగా చూస్తాయని వారు తెలిపారు. ఎన్నికలకు ముందు వీర్లపల్లి శంకర్ గెలిస్తే నడుచుకుంటూ యాదగిరిగుట్టకు కాలినడకన వస్తామని మొక్కు చేసుకున్నామని ఆ విధంగానే అందరూ కలిసి సురక్షితంగా స్వామి దర్శించుకున్నామని అన్నారు. తమ మొక్కు చెల్లించుకోవడం ఎంతో ఆనందంగా ఉందని మాజీ ఎంపీటీసీ తుపాకుల శేఖర్ వర్కింగ్ ప్రెసిడెంట్ సింగారం దర్శన్ లింగారెడ్డిగూడెం అశోక్ అంజి యాదవ్ తెలిపారు..

## సీయోను ప్రార్థన మందిరంలో.. క్రిస్మస్ వేడుకలు ఘనంగా .




**(సి కే న్యూస్ ) చేగుంట రిపోర్టర్ కొండి శ్రీనివాస్ డిసెంబర్ 25:**చేగుంట మండల్ పోలంపల్లి గ్రామంలో ఈరోజు క్రిస్మస్ వేడుకలు సీయోను ప్రార్థన మందిరంలో నిర్వహించారు .క్రీస్తు జన్మస్థలం గురించి ఆయన పుట్టుక గురించి ఆయన పరదేశి దేవుడు కాదు,ఆయన ఆసియా ఖండంలోనే జన్మించాడు అని ఏసుక్రీస్తు ను. నమ్ముకుంటే మతంలోకి మార్చినట్టు కాదని, మన మనసుని మార్చుకున్నట్టుగా భావించడం జరుగుతుంది అని బోధించారు . మరియు ఆయన జన్మస్థలము బెత్లేహేము మరియు ఆయన ఉంచబడిన స్థలం పశువుల పాక, వారి తల్లి తండ్రులు కన్య అయిన మరియమ్మ యోసేపు అనువారు. కుమారుడు. ఏసుక్రీస్తు పుట్టడం మనకు ఈ లోకానికి ఎంతో మేలైనది మరియు ఆయన జనన,మరణ,పునరుత్తానం వలన ఈ లోకములో సర్వ మానవాళికి రక్షణ కలుగుతుంది అని దైవజనులు రాజశేఖర్ గారు బోధించారు. అందుకుగాను ఆయన పుట్టిన డిసెంబర్ మాసంలో ఏసుక్రీస్తు జన్మదిన జరుపుకోవడం జరుగుతుంది మరియు పాటలతో ఆరాధనతో దేవుని వాక్యంతో మందిరం లో ప్రజలతో నింపబడి సీయోను ప్రార్ధన మందిరం ఉత్సవాలు ఘనంగా జరిగాయి ఈ యొక్క కార్యక్రమానికి . పాస్టర్ అక్కం రాజశేఖర్ బ్లేస్సి. సీయోను ప్రార్ధన మందిరం సంఘ సభ్యులు. బోయాజ్, పీటర్, లాజర్, జోసెఫ్, ఇస్సాకు. అకుల,పౌలు, నరేష్,రమేష్,కుమార్. నెహెమ్యా, అఖిల్ ,బన్నీ ,తేజ, విష్ణు, రుదిర్. యూదా ,అభి.నిస్సి మహిళలు. మరియు గ్రామ ప్రజలు బక్తి శ్రదలతో .పాల్గొన్నారు

# సింగరేణి పరిరక్షణ, కార్మికుల ప్రధాన సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలి.

- రాష్ట్ర మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి వినతిపత్రం అందజేసిన సింగరేణి కార్మికులు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 25,**
సింగరేణి పరిరక్షణకు కార్మికుల దీర్ఘకాలిక సమస్యల పరిష్కారానికి చర్యలు చేపట్టాలని కోరుతూ సోమవారం నాడు ఓసి-2 సందర్శించిన తెలంగాణ రాష్ట్ర రెవెన్యూ మరియు సమాచార ప్రసార గృహ నిర్మాణ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డికి, స్థానిక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లుకి, ఓసి -2 సింగరేణి కార్మికులు కార్మికుల సంతకాల సేకరణతో కూడిన వినతి పత్రాన్ని అందజేశారు, సందర్భంగా నాయకులు నా సర్ పాషా మాట్లాడుతూ సింగరేణి పరిరక్షణ, మణుగూరు మనుగడ కాపాడటం కోసం మరియు సింగరేణి కార్మికులు, ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యల పరిష్కారానికి తగు చర్యలు చేపట్టాలని కోరారు.

కోర్కెలు:- సింగరేణి పరిరక్షణకు నూతన బొగ్గు బావులు ప్రారంభించాలి, నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలి, సంస్థకు రావాల్సిన బకాయిలు వసూలు చేయాలి, మణుగూరు ఏరియా మనుగడ కోసం సింగరేణి ఆధ్వర్యంలోనే సింగరేణి కార్మికుల తోనే గనులు నడిపించాలి

2) భౌగోళిక పరిస్థితుల రీత్యా సర్ఫేస్ మైనర్ యంత్రాలు అవసరం అనుకుంటే సింగరేణి నే కొనుగోలు చేసి సింగరేణి ఆపరేటర్ల చేతనే నడిపించాలి

3) సింగరేణి ఈపీ ఆపరేటర్ల సూటబుల్ జాబ్ అగ్రిమెంట్ అమలు చేయించాలి ఆపరేటర్లకు న్యాయం చేయాలి

4) కారుణ్య నియామకాలకు దరఖాస్తు చేసుకున్న ప్రతి కార్మికుడిని అన్ ఫిట్ చేసి డిపెండెంట్ లకు ఉపాధి కల్పించాలి, మెడికల్ అన్ ఫిట్ పేర కొనసాగుతున్న అవినీతి దంధాను రూపుమాపాలి

5) సింగరేణి కార్మికుల పాలిట పెను భారంగా మారిన ఆదాయపన్ను మినహాయింపుకై తెలంగాణ అసెంబ్లీలో తీర్మానం చేసి పార్లమెంటుకు నివేదించాలి, కోల్ ఇండియా లో లాగా పెర్క్స్ పై ఆదాయపు పన్ను యాజమాన్యమే చెల్లించాలి

6) సింగరేణి కార్మికులకు సొంత ఇంటి కల నిజం చేసేందుకు ప్రభుత్వమే ఉచిత గృహ పథకం రూపకల్పన చేయాలి

7) ప్లే డే, పీహెచ్ డీ ల పై ఎం -1 ఆంక్షలు ఎత్తివేయాలి

8) మణుగూరులో మరో 500 నూతన ఎంసీ క్వార్టర్ ల మంజూరు చేయడంతో పాటు నిర్మాణానికి అవసరమైన నిధులు కేటాయించాలి.

9) సింగరేణి హాస్పిటల్స్ ను కార్పొరేట్ వైద్యశాలలుగా అభివృద్ధి చేయటం కొరకు సింగరేణి చర్యలు చేపట్టాలి

10) సింగరేణిలో విద్యాభివృద్ధికి మరియు సెంట్రల్ సిలబస్ అమలుకు తగు చర్యలు చేపట్టాలి

11) సింగరేణి డే రోజున సింగరేణి కార్మికులకు కాంట్రాక్ట్ కార్మికులకు వేతనంతో కూడిన సెలవు దినం ప్రకటించాలి మంత్రి సానుకూలంగా స్పందించడం పట్ల ఆయన హర్షం వ్యక్తం చేశారు.

ఈ కార్యక్రమంలో సామా శ్రీనివాసరెడ్డి,గట్టయ్య, యాకయ్య, కృష్ణం రాజు, ప్రతాపరెడ్డి, ఎం శ్రీనివాస్, సిహెచ్ శ్రీనివాస్, ఎం అంజయ్య, అహ్మద్, సుదర్శన్ రావు, బుచ్చిరెడ్డి,నిర్మల్,పెద్ద ఎత్తున సింగరేణి కార్మికులు పాల్గొన్నారు

## మణుగూరు ఓసి టూ లో సింగరేణి ఎన్నికల ప్రచారనీ కొనసాగించిన మంత్రి పొంగులేటి.



**ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు, డీ సీ సీ బీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మన్న**

**కార్మికుల పక్షాన నిలిచి వారి సమస్యల పరిష్కారం కోసం నిరంతరం శ్రమించేది ఐఎన్టియుసి మాత్రమే**

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),డిసెంబర్ 25,**సింగరేణి గుర్తింపు సంఘాల ఎన్నికల ప్రచారంలో భాగంగా మణుగూరు ఓసి టు లో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు పొంగిలేటి శ్రీ నివాస్ రెడ్డి, ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు , డీ సీ సీ బీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మన్న ఎన్నికల ప్రచారాన్ని కొనసాగించారు

పొంగిలేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ కార్మికుల పక్షాన నిరంతరం కృషి చేసేది కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంస్థ ఐఎన్టీయూసీ అని గతంలో ఉన్న టీబీజీకేఎస్ సింగరేణి కార్మికులను మోసం చేస్తూ వారికి చెందవలసిన హక్కులను కాల రాసిందని కార్మికుల కష్టాన్ని అడ్డుపెట్టుకుని టీబీజీకేఎస్ నాయకులు రాజ భోగాలు అనుభవించారని 27వ తారీకున జరగబోయే ఎన్నికలలో ఐఎన్టియుసి ని గెలిపించు కోవాల్సిన బాధ్యత మనందరి పైన ఉందని కాంగ్రెస్ పాలనలో సింగరేణి కార్మికులకు న్యాయం చేసే దిశగా కాంగ్రెస్ ప్రభుత్వం పనిచేస్తుందని ఓటమి భయంతో నే సింగరేణిలో జరగవలసిన ఎన్నికలను పోస్ట్ ఫోన్ చేసుకుంటూ వచ్చారని ప్రజలు బిఆర్ఎస్ ప్రభుత్వానికి సరైన గుణపాఠం చెప్పారని ఇప్పుడు జరగబోయే ఎన్నికలలో ఐఎన్టీయూసీని కార్మికులందరూ ఆశీర్వదించి గెలిపించాలని కార్మికులను కోరారు.

ఈ యొక్క కార్యక్రమానికి ఐఎన్టీయూసీ నాయకులు ప్రజాప్రతినిధులు కార్యకర్తలు సింగరేణి కార్మికులు పాల్గొన్నారు.



## భువనపల్లి లో ఘనంగా క్రిస్మస్ వేడుకలు



- ప్రతి మనిషి తనకు అస్తిత్వాన్ని ప్రసాదించిన ఆ దైవాన్ని తెలుసుకోవాలి
- ఆ దైవాజ్ఞలను అనుసరిస్తూ జీవితాన్ని గడపాలి: దానియేల్ ప్రశాంత్

**సీ కే న్యూస్ వాజేడు మండల ప్రతినిధి: షేక్ రహీమ్:**వాజేడు మండలం ధర్మారం గ్రామంలోని భువనపల్లి లో క్రిస్మస్ వేడుకలు ఘనంగా జరిగాయి. స్థానికులు, పాస్టర్లు చాలా సంతోషం పాల్గొని కేక్ కట్ చేసి ఒకరికి ఒకరు శుభాకాంక్షలు చెప్పుకున్నారు.

ఎన్నో భక్తి గీతాలు పాడుతూ ఆధ్యాత్మిక చింతనలో మునిగిపోయారు. ఈ సందర్భంగా పాస్టర్ దానియల్ మాట్లాడుతూ యేసుక్రీస్తు జీవితం ప్రతి ఒక్కరికి అనుసరణీయం అని యేసుక్రీస్తు బోదించిన సువార్తను అనుసరించి బ్రతకాలని బైబిల్ గ్రంథం లోని అపోస్తుల కార్యం 13:26 " ఇశ్రాయేలుకు వాగ్దానం చేయునట్టు దేవుడు మన కొరకు రక్షకుడిని పుట్టించెను " ఈ వాక్యాన్ని చదివి యేసుని పుట్టించిన ఆ సర్వసృష్టి కర్త దైవనికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్బంగా మాట్లాడుతూ ప్రతి మనిషి తనకు ఆస్తిత్వాన్ని ప్రసాదించిన ఆ దైవాన్ని తెలుసుకోవాలి ఆ దైవాజ్ఞలను అనుసరిస్తూ జీవితాన్ని గడపాలి అని తెలిపారు.

పాస్టర్ ఇస్సాక్ మాట్లాడుతూ ప్రపంచం శాంతియుతంగా ఉండాలని, ప్రతి ఒక్కరు తోటి వారిని ప్రేమించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో దానియేల్ ప్రశాంత్, సత్యనందం, ఇస్సాక్, దర్శన్ బాబు, పేతురు, సాంబాశివరావు, రఘు స్థానిక మహిళలు, పిల్లలు పాల్గున్నారు.



## ఏసుక్రీస్తు సందేశం ప్రపంచ మానవాళికి గొప్ప సందేశం.

- టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),డిసెంబర్ 25,**భారతదేశంలో భిన్నత్వంలో ఏకత్వానికి, మత సామరస్యానికి ప్రతీక క్రిస్మస్ పండుగ, ప్రేమ దయా కరుణ జాలి క్రీస్తు సందేశం అని, క్రీస్తు చూపిన మార్గాన్ని ప్రతి ఒక్కరు అనుసరించాలని టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం పాల్వంచలో సోమవారం నిర్వహించిన క్రిస్మస్ వేడుకల్లో ముఖ్య అతిథిగా టీపీసీసీ సభ్యులు పాల్గొని కేక్ కట్ చేసి క్రైస్తవులకు క్రిస్మస్ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నిర్వహకులు శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. క్రీస్తు జన్మదిన అందరికీ పవిత్రమని, యేసు లోకాన్ని ఉద్ధరించడానికి అవతరించాడని, ప్రభువైన యేసు మానవాళికి ఆదర్శ నీయుడన్నారు. అందరూ క్షమాగుణం, సేవా భావం, మానవత్వం కలిగి ఉండాలన్నారు. ఏసుక్రీస్తు దీవెనలతో అందరు సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో జీవించాలని, కుల మతాలకతీతంగా మెలగాలని నాగా సీతారాములు అన్నారు.

## బానోత్ హస్లీ చిత్రపటానికి పూల్లు వేసి ఘన నివాళులర్పించిన

- ప్రభుత్వ విప్, శాసనసభ్యుల్లు డా.జాటోత్ రామచంద్రనాయక్.



**డోర్నకల్, సీ కే న్యూస్ ప్రతినిధి:**

డోర్నకల్ మండలం కస్నా తండా గ్రామంలో మాజీ ఎంపీటీసీ బానోత్ శంకర్ నాయక్ చిన్నమ్మ ఇటీవలే స్వర్గస్తులైన బానోత్ హస్లీ చిత్రపటానికి పూలమాలవేసి ఘన నివాళు లర్పించిన డోర్నకల్ శాసనసభ్యులు, తెలంగాణ ప్రభుత్వ విప్ డాక్టర్ జాటోత్ రాంచందర్ నాయక్. అనంతరం వారి కుటుంబానికి పరామర్శించి మనోధైర్యాన్నింపారు,బానోత్ హస్లీ ఆత్మకు శాంతి చేకూర్చలాన్ని ఆ భగవంతుని ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు బానోత్ దేవ్సింగ్ నాయక్, కార్యకర్తలు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక

# మీ ఆహారంలో 'మెగ్నీషియం' ఉందా..?

### మెగ్నీషియంతో నియంత్రణలో రక్తపోటు, మధుమేహం

### అలసిపోయిన వారికి దీనితో శక్తి

### మంచి నిద్రకు, ఒత్తిడి నుంచి ఉపశమనం

మెగ్నీషియం అనేది ఎంతో ముఖ్యమైన ఖనిజం. మన శరీరంలోని ఎన్నో జీవక్రియలకు ఇది అవసరం. దీన్ని తగినంత తీసుకోవడం వల్ల ఎన్నో రకాల అనారోగ్యాలకు దూరంగా ఉండొచ్చు. కనుక తీసుకునే ఆహారంలో తగినంత మెగ్నీషియం ఉండేలా జాగ్రత్త పడాలి.

**ప్రయోజనాలు**

రక్తనాళాలను వ్యాకోచింపచేలా మెగ్నీషియం చేస్తుంది. దీనివల్ల రక్తపోటు నియంత్రణలోకి వస్తుంది. హైపర్ టెన్షన్ రిస్క్ తగ్గుతుంది. గుండె జబ్బుల నుంచి రక్షణ లభిస్తుంది.

ఎముకల సాంద్రతకు మెగ్నీషియం కావాలి. ఎముకలు బలంగా ఉండేందుకు, ఆస్టియో పోరోసిస్ బారిన పడకుండా మెగ్నీషియం రక్షణనిస్తుంది.

మెగ్నీషియంలో ఉన్న ప్రయోజనాల్లో ముఖ్యమైనది శక్తిని ఉత్పత్తి చేయడం. అలసిపోయినట్టుగా అనిపించే వారికి, తమ పనులు చేయడానికి శక్తి చాలడం లేదన్న భావనతో ఉండే వారికి మెగ్నీషియం అవసరం ఇంకా ఎక్కువ ఉందని అర్థం చేసుకోవచ్చు.

ఒత్తిడి హార్మోన్లను నియంత్రించడానికి మెగ్నీషియం కావాలి. మెదడుకు విశ్రాంతిని కూడా ఇస్తుంది. స్ట్రెస్ ను నియంత్రించి, మంచి నిద్రకు సాయపడుతుంది.

మహిళల్లో నెలసరి సమయంలో వచ్చే నొప్పి సమస్యకు మెగ్నీషియం ఔషధంగా పనిచేస్తుంది. రోజువారీ మెగ్నీషియం తీసుకోవడం వల్ల గర్భాశయ కండరాలకు విశ్రాంతి లభిస్తుంది. దీంతో నొప్పులు, తిమ్మిర్లు రాకుండా చూస్తుంది.

మైగ్రేయిన్ తలనొప్పితో బాధపడే వారు రోజువారీ 400-500 మిల్లీ గ్రాముల మెగ్నీషియం తీసుకోవడం వల్ల ఉపశమనం లభిస్తుంది.

మధుమేహం నియంత్రణకు కూడా మెగ్నీషియం సాయపడుతుంది. మధుమేహం ఉన్న వారిలో సాధారణంగా మెగ్నీషియం లోపం కనిపిస్తుంటుంది. కనుక రోజువారీ ఆహారంలో మెగ్నీషియం లభించేలా చేసుకోవాలి.

# చీట్‌మీల్స్ బ్యాలెన్స్ చేసేందుకు..!



రోజూ ఒకేరకం ఫుడ్ తినడం చాలామందికి ఇష్టముండదు. డైట్ పాటిస్తున్న వాళ్లు కూడా అప్పుడప్పుడు రొటీన్ ఫుడ్ బదులు నచ్చిన తిండి తింటారు. ఒకటి రెండుసార్లు చీట్ మీల్స్ ఓకే. అయితే చీట్ మీల్స్ కి అలవాటు పడితే డైట్ ప్లాన్ కంటిన్యూ చేయడం కష్టంగా అనిపిస్తుంది. ఇలా జరగకుండా ఉండేందుకు న్యూట్రిషనిస్ట్ త్రిషా అగర్వాల్ చెబుతున్న టిప్స్ కొన్ని....

చీట్ మీల్స్ చేసిన తర్వాత తొందరగా ఆకలి వేయదు. అప్పుడు దాదాపు 16 గంటలు ఫాస్టింగ్ ఉండాలి. దాంతోమళ్లీ డైట్ ప్లాన్ ని కంటిన్యూ చేసేయొచ్చు.

చీట్ మీల్స్ తింటే ఇన్సులిన్ లెవల్స్ పెరుగుతాయి. అందుకే మరుసటి రోజు కూరగాయలు, ప్రొటీన్ ఎక్కువ ఉండేవి తినాలి. ఇలాచేస్తే ఇన్సులిన్ లెవల్స్ తగ్గుతాయి.

క్యాలరీలు తక్కువగా, ఫైబర్ ఎక్కువగా ఉన్న ఫుడ్ చీట్ మీల్స్ ని బ్యాలెన్స్ చేస్తుంది. ఫైబర్ ఉన్న ఫుడ్ పొట్ట నిండుగా ఉన్న ఫీలింగ్ ఇస్తుంది.

చీట్ మీల్స్ లో ఎక్కువగా స్వీట్లు, ఫారస్ట్ ఫుడ్ చిప్స్ వంటివి ఉంటాయి. వీటిల్లో సోడియం, షుగర్ ఎక్కువ. ఈ రెండూ ఆరోగ్యాన్ని దెబ్బతీసేవే. వీటిని బయటికి పంపించడానికి రెండు లేదా రెండున్నర లీటర్ల నీళ్లు తాగాలి.

డైట్ ప్లాన్ లోని ఫుడ్ కంటే చీట్ మీల్స్ తిన్నప్పుడు ఎక్కువ క్యాలరీలు అందుతాయి.

ఈ అదనపు క్యాలరీలను కరిగించేందుకు వాకింగ్, రన్నింగ్ వంటి ఎక్సర్ సైజ్ లు చేయాలి.

# నట్స్ ను వేయించుకుని తినాలా? లేక నానబెట్టుకుని తీసుకోవాలా..?

### నట్స్ ముడి రూపంలో తీసుకుంటే పోషకాల నష్టం ఉండదు

### కానీ ముడి నట్స్ లో హానికారక బ్యాక్టీరియా

### శుభ్రంగా కడుక్కుని తీసుకోవచ్చు

### ఓవెన్ లేదా ఫ్రయర్ లో వేయించుకుని తినొచ్చు

పోషకాలకు చిరునామా నట్స్. బాదం, వాల్ నట్, జీడిపప్పు, వేరు శనగ ఇవన్నీ కూడా మంచి ప్రొటీన్ తో కూడినవి. ఆరోగ్యకరమైన కొవ్వులు వీటిల్లో ఉంటాయి. పైగా కార్బోహైడ్రేట్లు తక్కువ. ఫైబర్ కూడా ఉంటుంది. వీటిని మోస్తరుగా తినడం వల్ల బ్లడ్ షుగర్ పై ఎలాంటి ప్రభావం పడదు. నట్స్ లో మెగ్నీషియం, సిలీనియం, ఫాస్ఫరస్, విటమిన్ ఈ ఉంటాయి. ముఖ్యంగా నట్స్ లో పాలీ అన్ శాచురేటెడ్, మోనో అన్ శాచురేటెడ్ ఫ్యాట్స్ ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ ను తగ్గిస్తాయి. మార్కెట్లో రా నట్స్ తోపాటు, రోస్టెడ్ (వేయించిన) నట్స్ ను కూడా విక్రయిస్తున్నారు. వైద్యులు నానబెట్టి తినాలని సూచిస్తుంటారు. మరి ఎలా తీసుకోవాలి? అన్న సందేహం రావచ్చు.

నట్స్ ను వేయించడం వల్ల వాటి ఫ్లావర్ లో మార్పు వస్తుంది. మంచి వాసన, రుచి తోడవుతుంది. వాటిల్లో తేమ తగ్గిపోయి కరకరలాడతాయి. ముడి నట్స్ తో పోలిస్తే కొంచెం తేలిగ్గా జీర్ణమవుతాయి. అయితే, బరువు తగ్గాలని కోరుకునే వారు నట్స్ ను వేయించుకునే విషయంలో కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. నట్స్ ను వేయించేందుకు కొంత నెయ్యి, నూనె వాడాల్సి వస్తుంది. అది బరువు పెరిగేందుకు కారణమవుతుంది. కనుక బరువు తగ్గాలని అనుకునే వారు నట్స్ ను నానబెట్టి తీసుకోవడం మంచిది. లేదంటే మైక్రోవేవ్ ఓవెన్ లో రోస్ట్ చేసుకుని తీసుకోవచ్చు.

ముడి నట్స్, వేయించిన నట్స్ లో పోషకాల పరంగా పెద్ద మార్పు ఉండదు. యాంటీ ఆక్సిడెంట్లు వేడి కారణంగా కొంత



తగ్గుతాయి. ముడి నట్స్ తో పోలిస్తే వేయించిన వాటి షెల్ఫ్ లైఫ్ (నిల్వ ఉండే కాలం) తగ్గుతుంది. రా నట్స్ లో హానికారక సాల్మోనెల్లా, ఈ కొలీ బ్యాక్టీరియాలు ఉంటుంటాయి. ఎందుకంటే సాగు సమయంలో భూమిపై పడుతుంటాయి. దాంతో మట్టిలోని బ్యాక్టీరియాతో కలుషితం అవుతుంటాయి. అలాగే కలుషిత నీటిలో పెరిగిన వాటిల్లోనూ బ్యాక్టీరియా ఉండొచ్చు. ఆల్మండ్స్, వాల్ నట్, పిస్తాలో సాల్మోనెల్లా ఎక్కువగా కనిపిస్తుంది. నట్స్ ను బాగా వాష్ చేసి, మైక్రోవేవ్ ఓవెన్ లో లేదంటే సన్నని మంటపై ఆయిల్ లేకుండా రోస్ట్ చేసుకుని తినొచ్చు. లేదా ఫ్రయర్ లోనూ వేయించుకోవచ్చు. నట్స్ కు ఉప్పును యాడ్ చేసుకుని తినడం మంచిది కాదు. నీటిలో నానబెట్టి తీసుకోవచ్చు. దీనివల్ల జీర్ణపరమైన సమస్యలు ఎదురుకావు. ముడి నట్స్ నే తీసుకునేట్టు అయితే, వాటిపై బ్యాక్టీరియా పోయేందుకు శుభ్రంగా కడుక్కోవాలి.

# దోశ, ఇడ్లీ పిండిలో వంట సోడా వేస్తున్నారా..?

### వంట సోడా ఆరోగ్యానికి మంచిదేమీ కాదు

### మోతాదు మించి, దీర్ఘకాలం పాటు వినియోగిస్తే ఎన్నో అనర్థాలు

### దీనికి బదులు ప్రత్యామ్నాయ మార్గాలను అనుసరించడమే మేలు

బేకింగ్ సోడా, వంట సోడాను పదార్థాలను పులియబెట్టేందుకు ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. కేక్ లు, మఫిన్లు, బ్రెడ్లు, కుకీలు అనే కాదు, దోశ, ఇడ్లీ పిండిని వేగంగా పులిసేలా చేసేందుకు బేకింగ్ సోడా వేస్తుంటారు. నిజమే సోడా అనేది వేగంగా పులిసేలా చేస్తుంది. అన్ని హోటళ్లలోనూ దీన్నే ఎక్కువగా ఉపయోగిస్తుంటారు. మరి ఈ బేకింగ్, వంట సోడా ఆరోగ్యానికి మంచివేనా..? అధిక మోతాదులో దీర్ఘకాలం పాటు వీటిని వినియోగించడం వల్ల అనర్థాలు వస్తాయని నిపుణులు హెచ్చరిస్తున్నారు.

**నష్టాలు..**

బేకింగ్ సోడాను అధికంగా ఉపయోగిస్తే బీపీ పెరుగుతుంది. ఎందుకంటే ఇందులో, వంట సోడాలోనూ ఉండేది సోడియం బైకార్బొనేట్. ఇది బీపీని పెంచే రసాయనం.

బేకింగ్ సోడాతో రోగ నిరోధక వ్యవస్థ బలహీనపడుతుంది. బ్యాక్టీరియల్ ఇన్ఫెక్షన్లు, అలెర్జిక్ రియాక్షన్ల రిస్క్ ఉంటుంది.

రోజువారీగా ఉపయోగిస్తే మూత్ర పిండాల వైఫల్యం ఎదుర్కోవాల్సి రావచ్చు.



సోడాలో ఎలాంటి పోషకాలు ఉండవు. ఇందులో ఉండే ఫాస్ఫారిక్ యాసిడ్ మన పొట్టలోని యాసిడ్ తో కలుస్తుంది. దీనివల్ల జీర్ణ సామర్థ్యం తగ్గుతుంది. పోషకాలను గ్రహించే సామర్థ్యం దెబ్బతింటుంది. ఆహారం సరిగ్గా జీర్ణం అవ్వకపోతే అది బలహీనతకు దారితీస్తుంది.

బేకింగ్ సోడాతో పాంక్రియాస్ ఇన్సులిన్ ను అధికంగా ఉత్పత్తి చేస్తుంది. దీంతో 15-20 నిమిషాల్లోనే రక్తంలో షుగర్ స్థాయి పెరిగిపోతుంది. దాన్ని ఇన్సులిన్ ఫ్యాట్ గా మారుస్తుంది.

సోడాలోని ఫాస్ఫారిక్ యాసిడ్ ఎముకలకు నష్టం చేస్తుంది. ఎందుకంటే సోడా వినియోగం వల్ల మన శరీరం క్యాల్షియంను గ్రహించే శక్తి బలహీనపడుతుంది. దీంతో ఆస్టియోపోరోసిస్ రిస్క్ ఏర్పడుతుంది.

**ప్రత్యామ్నాయాలు**

సోడా ఉప్పు వేసి పులియబెట్టడం అనేది మంచి విధానం కానే కాదు. దీనికి బదులు పిండి రుబ్బుకుని సహజంగా ఒక రాత్రంతా పులిసేలా చేసుకోవడం మంచి విధానం.

సాధారణ ఉప్పుతోనూ పిండి కొంత మేర పులుస్తుంది.

కేకుల కోసం అయితే గుడ్లు లేదంటే ఫ్లాక్స్ జెల్ ను ఉపయోగించుకోవచ్చు.

బేకింగ్ ఉత్పత్తుల కోసం అయితే ఈస్ట్ అనే రైజింగ్ ఏజెంట్ ను వాడుకోవాలి.

## కాల్విన్ క్లీన్ లోదుస్తులలో దిశా పటానీ స్టన్స్




# ప్రభాస్ మిస్సయినా మహేష్‌తో ఢీ తప్పదుగా




ప్రభాస్ నటించిన సినిమా విడుదలవుతోంది అంటే పాన్ ఇండియాలో థియేటర్లకు జోష్ పెరుగుతుంది. అతడు నటించిన సలార్ ఈ శుక్రవారం (డిసెంబర్ 22న) అత్యంత భారీగా విడుదలవుతోంది. నిజానికి ఈ చిత్రం సెప్టెంబర్ లో విడుదల కావాల్సి ఉండగా, క్వాలిటీ వర్క్ కోసం వాయిదా పడిన సంగతి తెలిసిందే. అయితే క్రిస్మస్ సెలవులను ఎన్ క్యాష్ చేసుకునేందుకు సలార్ కి డిసెంబర్ 22 తేదీని లాక్ చేసారు.దఅయితే భారీ క్రేజ్ ఉన్న సలార్ కోసం కొన్ని ఇతర సినిమాలను వాయిదా వేసుకోవాల్సి వచ్చింది. ఇందులో విక్టరీ వెంకటేష్ కథానాయకుడిగా శైలేష్ కొలను తెరకెక్కించిన సైంధవ్ కూడా ఒకటి. అయితే ప్రభాస్ అన్న కోసం ఈ తేదీని కోల్పోవడం గర్వకారణమని దర్శకుడు శైలేష్ కొలను ప్రముఖ వెబ్ మీడియాతో అన్నారు. సలార్ లాంటి భారీ చిత్రానికి అవసరమయ్యే థియేటర్లను ఇవ్వాలని, దీనికి చాలా సంతోషంగా ఉన్నామని వ్యాఖ్యానించారు. సైంధవ్ సంక్రాంతి బరిలో వస్తుందని కూడా తెలిపారు. సైంధవ్ తో పాటు పలు తెలుగు సినిమాలు విడుదల కావాల్సి ఉన్నా కానీ, సలార్ విడుదల సందర్భంగా పలువురు నిర్మాతలు వేచి చూసే ధోరణిని అనుసరించారు.

సలార్ రిలీజైన తర్వాత సంక్రాంతి విడుదలలతో సందడి చాలా ఉంటుంది. అందువల్ల సంక్రాంతి బరిలో కూడా థియేటర్లు దొరకడం కష్టంగా మారుతుంది. చిన్న సినిమాల్ని అయితే సంక్రాంతి తర్వాత ఒక మంచి తేదీ చూసుకుని రిలీజ్ చేసుకోవాల్సి ఉంటుంది. ఈసారి సంక్రాంతికి అగ్ర హీరోలు నటించిన సినిమాలు పోటీపడుతున్నాయి. మహేష్ నటించిన గుంటూరు కారం, రవితేజ ఈగిల్, ప్రశాంత్ వర్మ హను-మ్యాన్, వెంకీ సైంధవ్, హరోమ్ హర అనే చిత్రాలు విడుదలవుతున్నాయి. మహేష్-వెంకటేష్-రవితేజ లాంటి పెద్ద స్టార్ల సినిమాలు బాక్సాఫీస్ వద్ద ఢీకొడుతున్నాయి. క్రిస్మస్ బరిలో ప్రభాస్ మిస్సయినా సంక్రాంతి బరిలో మహేష్, రవితేజ లాంటి పెద్ద హీరోలతో పోటీపడుతూ ఇప్పుడు సైంధవ్ సత్తా చాటాల్సి ఉంటుంది.

## నల్లగా తడబడుతున్న కరీనా కపూర్!



# తమన్నాకి వాటిపై అంత మోజెందుకు.. ఇన్నేళ్లకు బయటపడ్డ సీక్రెట్..!



దాదాపు 18 ఏళ్లుగా సౌత్ సినీ ఆడియన్స్ ని అలరిస్తూ స్టార్ ఫాం కొనసాగిస్తున్న భామ మిల్కీ బ్యూటీ తమన్నా. 2005లో శ్రీ సినిమాతో తెరంగేట్రం చేసిన అమ్మడు తనకు వచ్చిన ప్రతి అవకాశాన్ని చేస్తూ వచ్చింది. తెలుగులో దాదాపు స్టార్ హీరోలందరితో నటించిన తమన్నా కెరీర్ మొదలు పెట్టి 18 ఏళ్లు అవుతున్నా ఇప్పటికీ అదే క్రేజ్ తో సినిమాలు చేస్తుంది.(కెరీర్ పీక్స్ లో ఉన్న టైం లో సినిమాకు భారీ రెమ్యునరేషన్ అందుకున్న తమన్నా ప్రతి అవకాశాన్ని సద్వినియోగపరచుకుంది. హీరోయిన్ గా 18 ఏళ్ల లాంగ్ కెరీర్ లో తమన్నా 16 మిలియన్ల ఆస్తులను సంపాదించుకుంది. అంటే మన కరెన్సీ లో చెప్పాలంటే దాదాపు 132 కోట్లు అన్నమాట. ఏడాదికి 12 కోట్ల దాకా రెమ్యునరేషన్ అందుకుంటున్న తమన్నా సినిమాలతో పాటుగా వాణిజ్య ప్రకటనల్లో కూడా నటిస్తుంది. ప్రకటనల కోసం తమన్నా 4 నుంచి 5 కోట్ల దాకా తీసుకుంటుందని తెలుస్తుంది. సినిమాల్లో హీరోయిన్ గానే కాదు స్పెషల్ సాంగ్స్ తో కూడా తమన్నా సూపర్ క్రేజ్ తెచ్చుకుంది. అలా స్పెషల్ సాంగ్ కోసం తమన్నా 60 నుంచి కోటి దాకా చార్జ్ చేస్తుందని తెలుస్తుంది. 2018 ఐపీఎల్ స్టార్టింగ్ ఈవెంట్ లో 10 మినిట్స్ పాట కోసం 50 లక్షల పారితోషికం అందుకుంది తమన్నా. ఫాంటా, మొబైల్ ప్రీమియర్ లీగ్, సెల్కాన్ మొబైల్స్, చంద్రిక లాంటి బ్రాండ్స్ కి తమన్నా బ్రాండ్ అంబాసిడర్ గా చేస్తుంది. తమన్నా ముంబైలోని 16.6 కోట్ల విలువైన జుహు అపార్ట్ మెంట్ లో నివసిస్తుంది. తమన్నాకు కార్లపై చెప్పలేనంత ఇష్టం ఉందట. అందుకే ఆమె దగ్గర 3, 4 మోడల్ కార్లు ఉంటాయి. తమన్న దూకుడు చూస్తుంటే మరో ఐదేళ్లు ఇదే ఫాం కొనసాగించేలా ఉంది. సీనియర్ హీరోయిన్స్ అంతా కూడా ప్రయోగాలు చేస్తున్న టైం లో తమన్నా కూడా అలాంటి ప్రయోగాలు చేయాలని చూస్తుంది. డిసెంబర్ 21 పుట్టినరోజు జరుపుకుంటున్న తమన్నా ఇలాంటి బర్త్ డేలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుందాం.